



## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల

8వ పేజీలో...


# నల్లగొండ వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 21, అక్టోబర్ 2024 | 16 పేజీలు






## భద్రతను గాలికొదిలేస్తున్న..
# ఫార్మా కంపెనీలు

- అణుబాంబులా పేలుతున్న రియాక్టర్‌లు
- అవినీతిలో మునిగి తేలుతున్న పొల్యూషన్ శాఖ
- గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు
- భూగర్భంలోకి వదులుతున్న వ్యర్థ రసాయనాలు
- మానవ మనుగడకే పెనుప్రమాదం
- ఎన్‌జీటీను ఆశ్రయించిన స్థానికులు

**భువనగిరి, ప్రభాతవార్త**

చీకటి మాటున ఘాటు వాయివులను ఇష్టారాజ్యంగా వదిలేస్తున్న ఫార్మా కంపెనీల నిర్వహకులపై కొరడా జులిపించాల్సిన కాలుష్య నియంత్రణ మండలిలో పనిచేసే కొంతమంది అదికారులు అవినీతి మత్తులో మునుగు తేలుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లాలో పలు ఫార్మా కంపెనీల్లో భద్రత ప్రమాణాలను గాలికి వదిలేస్తుండడంతో అణుబాంబుల రియాక్టర్‌లు తరుచూ పేలిపోతున్నాయి. ఉద్యోగ భద్రతపై కంపెనీ యాజమాన్యాలు శ్రద్ధ చూపకపోవడంతో తరుచూ ప్రాణనష్టం జరుగుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల పాలిట ఫార్మా కంపెనీలు శాపంగా మారడంతో తమ జీవన ప్రమాణాల మనుగడకే ప్రమాదం దాపురించిందని దోతిగూడెం గ్రామ స్థానికులు అయిన రావుల లింగస్వామి సారథ్యంలో

2 లో..

## ముందుకు సాగని..
# పంట సర్వే

- సహాయకులను ఇవ్వాలని డిమాండ్
- ఏఈఓలకు మెమోలు జారీ
- ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చర్యలు



2 లో..

**ప్రభాతవార్త, సూర్యాపేట :**

రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ పంట సర్వేకు ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సంవత్సరం పంట సర్వే చేస్తారు. గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అదికారులు (ఏఈఓ) పంట సర్వే చేయాల్సి ఉంటుంది. వానాకాలం పంట చేతికి వచ్చే సమయం సమీపిస్తుంది. ఇప్పటికే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభించేందుకు ఏర్పాటు చేశారు. వరి కోతలు ప్రారంభించే సమయం దగ్గర పడింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పంట సర్వేకు సిద్దం కావాలి. ఈ మేరకు ఉన్నతాధికారులు సర్వే యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. వ్యవసాయం విస్తరణ అధికారులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సర్వే ప్రారంభించాల్సి ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవహరింస్తుండడంతో సర్వే ముందుకు

## సివిల్ సర్వీసెస్ ప్రొబెషనరీ అధికారుల బృందం అధ్యయనానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



2 లో..

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త**

నల్గొండ జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అధ్యయనం నిమిత్తం సివిల్ సర్వీసెస్ ప్రొబెషనరీ అధికారుల బృందం జిల్లాలో వారం రోజుల పాటు పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. సివిల్ సర్వీసెస్ ప్రొబెషనరీ అధికారుల బృందం జిల్లా పర్యటనకు అవసరమైన ఏర్పాట్లపై ఆదివారం ఆయన సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

## లక్షల రూపాయల ప్రజాధనం వృథా

### పట్టించుకోని అధికారులు

**మోతె, 20అక్టోబర్, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంత యువతలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని గత ప్రభుత్వం గ్రామాలలో క్రీడా ప్రాంగణాలు





2 లో..

# భద్రతను గాలికి వదిలేస్తున్న ఫార్మా కంపెనీలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇటీవల నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. దీంతో టన్నుల కొద్ది పారిశ్రామిక వ్యర్థాలు, లక్షలాది లీటర్ల రసాయనాల మురుగు నీటిని భూగర్భంలోకి వదులుతున్న నిర్వాహకులపై కొరడా ఝులిపించాల్సిన కాలుష్య నియంత్రణ మండలి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టకపోతుండడంతో నింగి, నేలా, త్రాగే నీరు పీల్చే గాలి, ఇలా అన్నీ గరళంగా మారుతున్నాయి.

**-కంట్రోల్ కాని రియాక్టర్లు**

కొన్ని ఫార్మా కంపెనీల్లో రియాక్టర్లలో హై టెంపరేచర్‌లో ద్రావకాలను మరిగించాల్సి ఉంటుంది. నిపుణులైన ఉద్యోగులు లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్న ఆరోపణలు లేకపోలేదు. యాదాద్రి జిల్లా పరిధిలోని చౌటుప్పల్, పోచంపల్లి, బీ.బీ.నగర్, బొమ్మలరామారం మండలాల్లో కొనసాగుతున్న కొన్ని ఫార్మా కంపెనీలు నిబంధనలకు తూట్లు పొడుస్తూ వ్యర్థ పదార్థాలను గాలికి వదిలేస్తున్నారు. రియాక్టర్లు పేలినప్పుడు కంట్రోల్ చేయాలంటే నిపుణులు అయ్యి ఉండాలి. అత్యధిక శాతం కంపెనీల్లో అరకొర పరిజ్ఞానం ఉన్న వారే ఉండడంతో ప్రమాదం సమయంలో రియాక్టర్లను కంట్రోల్ చేయడం కష్టంగా మారుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**-ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ఎక్కడ ..?**

సాధారణంగా ప్రమాదాలు జరిగితే దాని తీవ్రతను తగ్గించడానికి దశల వారీగా సేఫ్టీ మేజర్స్ ఏర్పాటు చేశారు. అంటే ప్రమాద తీవ్రత ఎక్కువ ఉండి అది పరిశ్రమను దాటి బయటకు వచ్చినట్లు అయితే వెంటనే ఆఫ్‌సైట్ ఎమెర్జెన్సీ ప్లాన్‌ను అమలులో పెట్టాలి. మామూలుగా అయితే జిల్లాలో ఉండే పరిశ్రమల శాఖ దీనిని




పర్యవేక్షించాలి. గత దశాబ్ద కాలంగా ఈ ప్లాన్‌ను అప్డేట్ చేయడం లేదని తెలుస్తుంది.

**-కనిపించని సేఫ్టీ ఆడిట్**

నిజానికి ఫార్మా కంపెనీల నిర్వహణ భద్రత సవాల్‌తో కూడుకుంది. విధి నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి. వీటిలో రియాక్టర్‌ల వద్ద టెంపరేచర్, ప్రెషర్, గేజ్‌ల పనితీరును ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి. ప్రెజర్ ఎక్కువ అయితే వెంటనే అలారం మోగాలి. దీని కోసం సెన్సార్‌ల వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంది. నిజానికి రియాక్టర్‌కు ఉండే రప్చర్ డిస్క్ ప్రెజర్ ఎక్కువైనప్పుడు ఊడిపోతుంది. ఇలా జరిగినప్పుడు అక్కడ ఉండే ఆవిరి బయటకు వెళ్ళిపోతుంది. దీని వల్ల ప్రాణనష్టాన్ని నివారించవచ్చు. దీనిని బట్టి ఎంతో కీలక వ్యవస్థనో అర్థమై ఉంటుంది. దీనికి అనుభవం కలిగిన నిపుణులను కేటాయించాలి. కాని ఇది యాదాద్రి జిల్లాలోని కొన్ని ఫార్మా కంపెనీల్లో పాటించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. నిత్యం అమాయక ప్రజల నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్న కొంతమంది ఫార్మా కంపెనీల నిర్వాహకులపై ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి ప్రమాదాలను



నివారించాల్సిన కాలుష్య నియంత్రణ మండలిలో పనిచేసే కొంతమంది అధికారులే అమ్యామ్యాలకు ఆశపడి చట్టంలోని నిబంధనలను ప్రోత్సహిస్తున్నారని ఈ విషయంపై దోతిగూడెం, అంతమ్మగూడెం స్థానికులు ఎన్ని సార్లు ఉన్నతాధికారులు ఫిర్యాదు చేసిన గత్యంతరం లేకపోవడంతో విసిగి వేసారి నేరుగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించక తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో నుంచి మేల్కొని ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కెమికల్ ఫ్యాక్టరీల ఆగడాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు భూగర్భంలోకి వదిలే ప్రాణాంతకమైన రసాయనాలను ఎలా నివరించగలుగుతారో వేచి చూడాల్సిందే.

# ముందుకు సాగని పంట సర్వే

**(మొదటి పేజీ తరువాయి..)**

సాగడం లేదు. దీంతో అధికారులు పై ఏఈఓ లపై సీరియస్‌గా ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. 486 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ప్రస్తుతం వ్యవసాయ శాఖ సిబ్బంది రైతు వేదికలలో విధులను నిర్వహిస్తున్నారు. జిల్లాలో 82 క్లస్టర్లు ఉన్నాయి. ప్రభుత్వము డిజిటల్ పంట సర్వే చేయాలని ఆదేశించిన క్రమంలో ఏఈఓలు మాత్రం తమకు సహాయకులను ఇస్తేనే సర్వే చేస్తామని పట్టుబడుతున్నారు. సర్వే చేయడము అంతా తేలికైన పని కాదని తమ విధులను నిర్వర్తిస్తూ సర్వే చేయాలంటే ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో సహాయకులను ఇవ్వాలంటున్నారు. ఈ విషయంలో వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు ఏం చేయాలో అర్థం కాక జిల్లాలో 82 మంది ఏఈఓలకు మెమోలు జారీ చేశారు. అయినప్పటికి స్పందించకపోవడంతో షో కాజు నోటీసులు జారీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లా స్థాయిలో అధికారులు మాత్రం ఈ విషయంలో సీరియస్‌గా ఉన్నారు. విషయాన్ని ఉన్నత అధికారులు కూడా తెలియజేశారు. ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారు. అక్కడి నుండి ఆదేశాలు రాగానే ఏఈఓలపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆలస్యమైందని డిజిటల్ పంట సర్వే ప్రారంభించడంలో జాప్యం చేయడం సరైంది కాదని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు అంటున్నారు. షోకాజు నోటీసులు కూడా జారీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇంతకుముందు క్లస్టర్ కార్యాలయాలకు, రైతు వేదికలకు ఏఈఓలు వెళ్లి హాజరు వేసుకునే వారు. డిజిటల్ క్రాఫ్ సర్వే ప్రవేశ పెట్టిన తర్వాత ప్రభుత్వము ఈ విధానాన్ని తొలగించినట్లు సమాచారం డిజిటల్ క్రాఫ్ సర్వే యాప్ డౌన్లోడ్ చేసుకొని లింకు ద్వారా హాజరు వేసుకునే విధానాన్ని ప్రభుత్వము ప్రవేశపెట్టింది. ఏఈఓలు అందుకు వ్యతిరేకంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోకుండా ఆయా క్లస్టర్ల ద్వారా మీరు గైర్హాజరైనట్లు పేర్కొంటూ జిల్లా అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం పంపినట్లు తెలుస్తోంది. నిత్యము విధులను నిర్వహిస్తున్నామని గ్రామాల్లో క్షేత్ర పర్యటన చేస్తూ రైతులకు సూచనలు సలహాలు ఇస్తున్న తమకు సర్వేలో పాల్గొనకపోతే గైర్హాజరైనట్లు ఎలా నిర్ణయిస్తారని ఏఈవోలు అంటున్నారు. పని భారము కారణంగా ఇబ్బందులు పడుతున్న తమకు సహాయకులు లేకుండా డిజిటల్ పంట సర్వే ఎలా సాధ్యపడుతుందని ఏఈవోలు వాపోతున్నారు. వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు ఏఈవోల సంఘాల నాయకులు ఈ విషయంలో చర్చలు కూడా చేశారు. సమస్య కొలిక్కి రాకపోవడంతో ప్రభుత్వము, ఉన్నతాధికారులు ఏమి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు. ఈ క్రమంలో ఏఈవోలు ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలి. ఈ వానాకాలం ధాన్యం లక్ష్యానికి మించి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అధికారులు అంచనా వేసిన సంగతి తెలిసిందే. సన్నరకం, దొడ్డురకం ధాన్యం పెద్దపాత్రంలో కేంద్రాలకు చేరనుంది. జిల్లాలో 206 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. ఈ క్రమంలోనే మండలాల్లో కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. ఈ వానాకాలం సూర్యాపేట జిల్లాలో 4.72 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఇందులో 3.79 లక్షల ఎకరాల్లో సన్నాలు, 93 వేల ఎకరాల్లో దొడ్డు రకం ధాన్యం సాగుచేశారు. సుమారు 10.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగా సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం కొనుగోలుకు వేరు వేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పంటల సర్వే ప్రారంభించకపోవడంతో ఏఈఓలపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు గుర్రుగా ఉన్నారు. పంటలసర్వే ప్రారంభించిన విషయాన్ని ఉన్నత అధికారులకు తెలియపరిచే వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకునేందుకు జిల్లా స్థాయిలో అధికారులు ఉన్నారు.

# సివిల్ సర్వీసెస్ ప్రొబెషనరీ అధికారుల బృందం అధ్యయనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ నెల 21 నుండి 28 వరకు 8 రోజుల పాటు జిల్లాలోని పిఏ పల్లి మండలం రంగారెడ్డిగూడెం, చింతపల్లి మండలం జర్పుల తండా, దేవరకొండ మండలం కర్నాటిపల్లి, కొండమల్లేపల్లి మండలం ఇస్లావత్ తండా, పెండ్లిపాకల గ్రామాలలో ఈ అధికారుల బృందం పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. ఈ బృందంలో 21 మంది అధికారులు ఉన్నారని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవవనుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాకు రానున్నారని కలెక్టర్ చెప్పారు. ఒక్కో గ్రామానికి ఐదు మంది చొప్పున కేటాయించడం జరిగిందని సివిల్ సర్వీసెస్ ప్రొబెషనరీ అధికారుల బృందం అధ్యయనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రత్యేకించి ఆయా గ్రామాల ప్రొఫైల్‌తో పాటు గ్రామాలలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని తయారు చేయాలని అన్ని విషయాలపై వారికి తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. సివిల్ సర్వీస్ ప్రొబెషనరీ అధికారుల బృందం 21 నుండి 24 నుండి వారికి కేటాయించిన గ్రామాలలోనే బస చేస్తారని 25న అదే మండలం మేజర్ గ్రామపంచాయితీలో అధ్యయనం చేస్తారని 26, 27 తేదిలలో దేవరకొండ, నాగార్జునసాగర్ మున్సిపాలిటీలలో అధ్యయనం చేస్తారని తెలిపారు. అందువలన వారికి అవసరమైన వసతి, భోజనం, ఇతర ఏర్పాట్లలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అన్నారు. 28న జిల్లా కేంద్రానికి వచ్చి తనతో సమావేశం అవుతారని ఈ బృందానికి నోడల్ అధికారులుగా జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ మరియు డిఆర్‌డిఓ ఉంటారని ఆర్డీవోలు, సంబంధిత మండలాల ఎంపిడివోలు, తహసీల్దార్లు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సివిల్ సర్వీసెస్ ప్రొబెషనరీ అధికారుల బృందం పూర్తిస్థాయిలో అధ్యయనం చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు తదితరులు ఈ టెలి కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# లక్షల రూపాయల ప్రజాధనం వృధా

**(మొదటి పేజీ తరువాయి..)**




ఏర్పాటు చేసింది.అందుకు జాతీయ ఉపాధిపథకం కింద నిధులు మంజూరు చేసింది.కానీ నేడు అధికారులు పట్టించుకోకపోవడంతో ఏపుగా పిచ్చిమొక్కలు పెరిగి మైదానం నిరుపయోగంగా మారాయి.క్రీడా ప్రాంగణాల్లో ఆటలకు ఉపయోగపడే పరికరాలను ఏర్పాటు చేసినప్పటికీ ఆదరణకు నోచుకోలేదు,ప్రతి గ్రామానికి క్రీడలకు సంబంధించిన కిట్లు పంచాయతీలకు అందజేసినప్పటికీ ఉపయోగించకుండానే మూలనపడ్డాయి.మండలంలో 29 గ్రామాలు ఉండగా, కొన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామి పథకం కింద నిధులను మంజూరు చేసి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు.గ్రామ పంచాయతీల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆ స్థలంలో క్రీడలకు సంబంధించి పరికరాలను అమర్చారు. మరికొన్నిచోట్ల స్థలాల కొరత కారణంగా గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేశారు.కొన్ని ప్రాంతాలలో పాఠశాలలో ఉన్న కొద్దిపాటి ఖాళీ స్థలాల్లో క్రీడా ప్రాంగణాలపేరిట బోర్డులు ఏర్పాటు చేసి వదిలేశారు.లక్షలు వెచ్చించి అధికారులు క్రీడా మైదానం ఏర్పాటు చేసి క్రీడలకు సంబందించిన పోల్స్,డబుల్ బార్ పోల్స్ ఏర్పాటు చేసినా గ్రామీణ క్రీడాకారులు రాకపోవడంతో క్రీడాప్రాంగణం నిరుపయోగంగా మారింది.సర్పంచ్‌ల పాలనలో గ్రామపంచాయతీ నిధులతో మైదానాల చదును చేయడం మొక్కలు తొలగించడం వంటి పనులు చేపట్టేవారు.గ్రామ సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో నేడు వాటిని పట్టించుకునేవారు కరువయ్యారు.ఇప్పటికైనా అధికారులు క్రీడా ప్రాంగణాలపై దృష్టి సారించి వసతులు కల్పించి వినియోగంలోకి తేవాలని గ్రామీణ క్రీడాకారులు కోరుతున్నారు.

# బస్సును ఢీకొన్న డిసిఎం

### అక్రమంగా తరలిస్తున్న మూగజీవుల మృతి



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త** హైందవ మతంలో ముక్కోటి దేవతలకు నిదర్శనంగా పూజలందుకునే గోమాతల సంరక్షణకు హిందుత్వ సంఘాలు ఎంతగా పోరాటాలు చేస్తున్నా గోమాతల అక్రమ రవాణా కొనసాగుతూనే ఉన్నది. చీకటిలో గుట్టు చప్పుడు కాకుండా గోమాతలను కబేళాలు తరలిస్తున్నారనే విషయం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బయట పడింది. ఆదివారం తెల్లవారుఝామున నార్కట్‌పల్లి శివారులోని జాతీయ రహదారిపై ఒక హోటల్ వద్ద ఆగి ఉన్న బస్సును అదే మార్గంలో ఒరిస్సా సంత నుండి హైద్రాబాదుకు ఆవులను అక్రమంగా తరలిస్తున్న డిసిఎం వాహనం వెనుకనుండి ఢీకొట్టింది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తెల్లవారుఝామున టిజి07యు2606 నెంబర్ గల డిసిఎంలో 9 ఆవులు, 31 ఎడ్లు మొత్తం 40 మూగ జీవులు ఉన్నాయి. నార్కట్‌పల్లి శివారులోని వివేరా హోటల్ వద్ద టిఎస్05జడ్0176 నంబర్ గల ఆర్‌టిసి బస్సును వెనుకనుండి ఢీకొట్టగా బస్సు వెనుక భాగం డ్యామేజ్ అయ్యింది. డిసిఎం రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది. దీంతో అందులో ఉన్న 2 ఆవులు, 7 ఎడ్లు అక్కడిక్కడే మృతి చెందాయి. విషయం గురించి స్థానికులు 100 నంబర్‌పై కాల్ చేయగా కానిస్టేబుల్ గిరిబాబు ద్వారా సమాచారం తెలుసుకున్న సిఐ నాగరాజు, ఎస్సై క్రాంతి కుమార్‌లు హుటాహుటిన ఘటనా స్థలానికి చెరుకున్నారు. పోలీసు సిబ్బంది, స్థానిక యువత



సహాయంతో డిసిఎంలో మృతి చెందిన మూగజీవాలను , క్రేప్ సహాయంతో డిసిఎంను పక్కకు తీసి నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. గాయపడిన ఆవుకు చికిత్సను అందించి నార్కట్‌పల్లిలో ఉంచగా మిగిలిని ఆవులను, ఎడ్లను మాడుగులపల్లిలోని గోశాలకు తరలించారు. డిసిఎంలో కూలీలుగా ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి తరలించారు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి. క్రాంతి కుమార్ తెలిపారు. అక్రమ గోవుల తరలింపుపై హిందూ సంఘాలు మండిపడుతున్నా నిత్యం జాతీయ రహదారిపై అక్రమ తరలింపులు జరుగుతున్నా పట్టించుకోవడంలేదని చెప్పడానికి ఇదొక నిదర్శనంగా నిలుస్తుందని చెప్పవచ్చు. డ్రైవర్లు నిద్రాహారాలు మాని వాహనాలను వేగ ంగా నడపడం వలన ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఒరిస్సా నుండి ఇక్కడి వరకు ఎటువంటి ఆటంకం లేకుండా వాహనాలు రాగలిగాయి అంటే ఎంత ఆశ్రద్ధో కనబడుతుందని పలు హిందూ సంఘాలు అభిప్రాయపడ్డాయి. దేవాలయాలపై జరుగుతున్న దాడులు, గోవుల తరలింపులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## ఇంటర్ విద్యార్ధి ఆత్మహత్య

*చిలుకూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :*



చిలుకూరు మండల పరిధిలోని కవితా జూనియర్ కాలేజ్‌లో ఎంపిసీ గ్రూప్ ఇంటర్ ప్రదమ సంవత్సరం చదువుతున్న బిమన వినయ్ (16)సం అనే విద్యార్ధి ఎవ్వరు లేని సమయంలో తనగదిలో ఉరి పెట్టుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తోటి విద్యార్ధులు తెలిపిన వివరాల ప్రకారం దసరా సెలవులకు తన స్వగ్రామమైన పాలకీడు మండలం సజ్జాపూరం వేల్లి వారం రోజులు ఆలస్యంగా ఆధివారం కాలేజ్‌కి వచ్చి మార్కులు తక్కువ వచ్చాయని మనస్థాపంతో తన రూమ్‌లో ఉరివేసుకునట్లు తెలిపారు. పోస్టుమార్టర్ నిమిత్తం కోదాడ ప్రభుత్వ హస్పటల్‌కు తరలించారు. మృతుని తల్లి దండ్రుల పిర్యాద్ మేరు కేస్‌నమోద్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంబాబబు తెలిపారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

*త్రిపురారం,20అక్టోబర్,ప్రభాతవార్త:*

మండలంలోని కంపసాగర్ గ్రామశివారులో గల నాగార్జున సాగర్ ఎడమ కాలువలో శనివారం సాయంత్రం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు సుమారు 40 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని కనుగొన్నామని, మృతదేహాన్ని బయటికి తీసి చూడగా ఆమె కాళ్లకు కడియాలు, బ్లూ కలర్ జాకెట్, నలుపురంగు లంగా ధరించి ఉన్నట్లు తెలిపారు. కంపసాగర్ బిల్ కలెక్టర్ అల్లాడి శ్రీనివాస్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహం సమాచారం తెలిసినవారు 8712670196(ఎస్ఐ త్రిపురారం) 8712670195 (ఎస్ఐ నిడమనూరు)8712670152(సిఐ హాలియా)లకు తెలియజేయాలన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వ్యాపారులకు జరిమానాలు



*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 20ః*

హాలియా మున్సిపాలిటీలో వీది వ్యాపారస్థులు పుట్‌పాత్‌లపై వ్యాపారం చేసుకుంటూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న నేపద్యంలో అదికారులు అదివారం పలువురికి జరిమానాలు విధించారు. పురపాలక సంఘం , స్టేషన్ హౌస్ అఫీసర్ అదేశాలను ఖాతర్ చేయకుండా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న వీధి వ్యాపారస్థులకు జరిమానాలు విదించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.ఐ. సతీష్‌రెడ్డి, పురపాలక సంఘం వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్, చారి, మున్సిపాలిటీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్‌పీ పార్టీ సాగర్ నియోజకవర్గ నూతన కమిటీ నియామకం

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 20ః*



నాగార్జునసాగర్ నియోజకవర్గ బహుజన పార్టీ నూతన కమిటీని అదివారం నిర్వహించిన నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులుగా రావులపాటి రవిశంకర్, ఉపాధ్యాక్షులుగా జిల్లా శేఖర్, ప్రదాన కార్యదర్శిగా బొల్లేంపల్లి శంకర్, నిడమనూరు మండల అధ్యక్షులుగా బషిపాక శివలను నియమించారు. నూతనంగా ఎన్నికైన వారికి జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు నియామక పత్రాలను అందజేసి అనంతరం మాట్లాడుతూ పార్టీ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా ఉపాద్యాక్షులు తక్కెళ్లపల్లి శ్రీను అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రైతుల రుణమాఫీ కోసం బిఆర్ఎస్ ధర్నా

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 20 పభాతవార్త*



రైతు పెట్టుబడి సాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు ఆదివారం నారాయణపురంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర భంగా కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల వ్యవహారిస్తున్న తీరును నిరసిస్తూ భారీగా నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జక్కిడి ధన్వంతరెడ్డి, శివరాత్రి విద్యాసాగర్, సుర్వి యాదయ్య, తెలంగాణ భిక్షం, కట్టెల భిక్షపతి, జక్కర్తి పాపయ్య, మైల యాదవరెడ్డి, పాండురంగ నాయక్, బొడ్డుపల్లి గాలయ్య, గడ్డం పెంటయ్య, జక్కిడి యాదిరెడ్డి, శ్రీరాముల నర్సింహా, నలపరాజు రమేష్, రాసాల వెంకటేశం, బోయ శ్రీరామ్, చందు యాదవ్ తదితరులున్నారు.

## రైతు భరోసా వేయకపోవడమే ప్రజాపాలన

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 20ః*

రైతులకు పెట్టుబడి సాయమైన రైతు భరోసాను వేయకపోవడమే ప్రజాపాలన అని అనుముల మండల బీఅర్ఎస్ నాయకులు అన్నారు. అదివారం బీఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఅర్ పిలుపు మేరకు సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అదేశానుసారం హాలియా ప్రదాన సెంటర్‌లో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అదికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను మర్చిపోయిందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి దొరేపల్లి వెంకటేశ్వర్లు, జవ్వాజి వెంకటేశ్వర్లు, సురభి రాంబాబు, రావుల లింగయ్య, రావులపాటి ఎల్లయ్య, హుస్సేన్, బందిలి సైదులు, బొడ్డుపల్లి మురళి, రెడ్డిపల్లి జానకిరాములు, సిద్దు, దుండిగల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## బొబ్బిళ్ల మురళి గురుస్వామికి గురు పురస్కారం అవార్డు

*చౌటుప్పల్, అక్టోబర్ 20 పభాతవార్త*



అయ్యప్ప భక్తులకు కేళరకు ఇరుముడి కట్టుకుని వెళ్లిన సమయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు కల్పించాలని గురు పురస్కారం అవార్డు గ్రహిత బొబ్బిళ్ల మురళి గురుస్వామి అన్నారు. చౌటుప్పల్‌లోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి వ్యవస్థాపక చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామికి మహా శాస్త్ర సేవా సంఘం ట్రస్టు చైర్మన్ సూదగాని రాజు గురుస్వామి అవార్డుకు ఎంపిక చేయగా ఆదివారం ఉప్పల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేరళకు చెందిన నాయర్ పొట్టి తంత్రి, నరసింహా తంత్రి, రాజు దేశ్ పాండే గురుస్వామిలు, అఖిల భారతీయ ప్రత్యక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు కేశవులు గురుస్వామి చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత మురళి గురుస్వామి మాట్లాడుతూ తనపై మరింత భారం పెరిగిందని, తనకు అవార్డును అందించిన ట్రస్టు ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

*కోదాడ టౌన్ ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలను ఇచ్చి ప్రజా ప్రయోజనాలను ఫలంగా పెడుతుందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. స్థానిక రంగాదేవి చౌరస్తాలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రధానంగా రైతు భరోసా కింద రూ.15వేలు చెల్లిస్తామని ప్రకటించి నేడు కుంట శాతంలో రైతన్న ఆదుకోవడం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే.నయుం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**మునగాల ప్రభాతవార్త:**

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజని మద్దతు ధర అందించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బరాకత్ గూడెం గ్రామంలో మునగాల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్మి సరైన మద్దతు ధర పొందాలని తెలిపారు. రైతులు దళారులను నమ్మి ధాన్యం అమ్మి సరైన మద్దతు ధర రాక నష్టపోవద్దని రైతుల సౌకర్యార్థమే రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పిఎసిఎస్‌లు ఐకేపీ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో రైతులకు అందుబాటులో ఏర్పాటు ఇస్తున్నట్లు చెప్పారు. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల



పీఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, వైస్ చైర్మన్ చెన్నారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, వీరబాబు, రుణబోతు వీరారెడ్డి, చంద్రారెడ్డి, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏడిప ఎల్లయ్య, ఏవో రాజు, ఏఈ ఉష, సీఈఓ రాజుల బసవయ్య, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధరలను నియంత్రించడంలో విఫలం

**నడిగూడెం,అక్టోబర్20, ప్రభాతవార్త :**



నిత్యావసర వస్తువుల ధరాలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు అన్నారు. స్థానికంగా ఆదివారం జరిగిన సీఐటీయూ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 28న అధిక ధరలకు వ్యతిరేకంగా కలెక్టర్ కార్యాలయం నుంచి జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. పెద్ద ఎత్తున కార్మికులకు తరలి రావాలని అన్నారు. ధరల పెరుగుదల సామాన్య ప్రజలపై మోయలేని భారం పడిందని అన్నారు. ప్రభుత్వాలు ధరలను నియంత్రించకుండా చోద్యం చూస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న, నాయకులు తిరుమలేష్, శ్రీనివాస్, మురళి, సీ.హెచ్.నాగరాజు, సుభాని, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా పేరుతో తీరని అన్యాయం చేసింది

**మునగాల ప్రభాతవార్త:** రేవంత్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా పేరుతో తీరని అన్యాయం చేసిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు బంధుల నిదులు జాప్యంపై నిరసనగా రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని, మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రైతులు నష్టపోకుండా తక్షణమే రైతుబంధు నిధులను విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వానాకాలం సాగు సీజన్ మొదలైన నాటి నుండి రైతుల అకౌంట్‌లో డబ్బులు వేస్తామని నమ్మించి, మాయమాటలతో వానాకాలం సీజన్ అయిపోయేంత వరకు కాలయాపన చేసిందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి ఈ వానాకాలం సీజన్‌కు రైతుబంధు లేదని చావు కబురు చల్లగా చెప్పారని తెలిపారు. ఈ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చే వరకు రాష్ట్రవ్యాప్త రైతు ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేయాలని, లేదంటే రైతులు పోరాటాన్ని మరింత ఉధృతం చేయడమే కాకుండా, రాబోయే ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ కన్వీనర్ సుంకర అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, సింగల్ విండో చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, వల్లపురెడ్డి రామిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలక వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, ఉడుం కృష్ణ, ఎల్పి రామయ్య, సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## జిపి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**కోదాడ ప్రభాతవార్త:**




గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్.రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్మికులకు రావాల్సిన బకాయిలు వెంటనే కార్మికులు ఖాతాలలో వేయాలని కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని, జీవో నెంబర్ 51 సవరించి జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు జీతాలు పెంచాలని వారు కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినట్టుగా ఫిజికల్‌గా కార్మికులకు వర్తించే విధంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమవంగు రాధాకృష్ణ, మధ్యాహ్న భోజన జిల్లా ఉపాధ్యక్షురాలు నర్సింగోజు గీత, గ్రామపంచాయతీ కార్మికులు బాబు, నాగేశ్వరరావు, జాపర్, నరేష్, సైదా, రాముడు, రమణ, ఆంజనేయులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ విద్యార్థుల ఇండ్రసియల్ విజిట్

**కోదాడ ప్రభాతవార్త:**



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ ఈసీఈ మూడవ సంవత్సర విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా హైదరాబాద్ ఉప్పల్‌లోని టీం ఇంజనీర్స్ అడ్వాన్స్ టెక్నాలజీ నందు పీసీపీ డిజైర్ మీద ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించే కమ్యూనికేషన్ డివైస్లను తయారు చేసే విధానాన్ని వాటిని రైల్వే, బ్యాంకింగ్ వంటి ఇతర రంగాలలో వాటి ప్రాధాన్యత గురించి సీనియర్ సేల్స్ ఇంజనీర్ శ్రీనివాసరావు విద్యార్థులకు వివరించారు. ఈ విజట్‌లో కళాశాల సీనియర్ అధ్యాపకులు కొట్టు రాము, డి.వి.రామరెడ్డి, కోట లావణ్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విజిట్‌లో పాల్గొన్న విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.నాగార్జున్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.గాంధీ, విభాగాధిపతి నరేష్ రెడ్డిలు అభినందించారు.

## కోదాడ వార్త



## బీఆర్ఎస్ ధర్నా


**నడిగూడెం,అక్టోబర్20, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అద్యక్షుడు పల్లా నర్సిరెడ్డి మాట్లాడుతూ ... రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులను నష్టపరుస్తుందని అన్నారు. వానాకాలానికి సంబంధించి రైతు భరోసా సహాయం అందించలేదని రూ.2లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని విమర్శించారు. వెంటనే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్‌ఉద్యమిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ద్రోహం చేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, అనంతుల మహేష్, ఉపేందర్, భువనగిరి ఉపేందర్, కాసాని సతీష్, వెంకటేశ్వర్లు, బడేటి శ్రీనివాస్, ఈదయ్య, రవి, యాపాకుల వీరస్వామి పిచ్చయ్య, జలీల్, గౌస్, రఫీ, జానీ, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ చైర్మన్‌కు ఘనసన్మానం

**నడిగూడెం,అక్టోబర్20, ప్రభాతవార్త :**



గ్రంధాలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన వంగవీటి రామారావును నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతిమధుబాబు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... రాజకీయాల్లో మరిన్ని పదవులను పొందాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో నిబద్ధత కలిగిన నాయకులకు ఎప్పుడు గౌరవం ఉంటుందని అన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన రామారావు సేవలను గుర్తించి జిల్లా గ్రంధాలయాల కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.

## లైన్‌మెన్ మృతికి సంతాపం

**నడిగూడెం,అక్టోబర్20, ప్రభాతవార్త :**



మండలంలోని సిరిపురం, గ్రామ విద్యుత్ శాఖ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న కొల్లు రామచంద్రయ్య మృతికి పలువురు నాయకులు విద్యుత్ శాఖ సిబ్బంది సంతాపం తెలిపారు. మృతుడు భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడు కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు, దివ్యాంగుల సంఘం ప్రధాన కార్యదర్శితూము వెంకటేశ్వరరావు, దివ్యాంగుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు స్నేహలత, విద్యుత్ శాఖ సిబ్బంది, రామచంద్రయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు.

# వానాకాలం రైతు భరోసాను ఎగగొట్టడం రైతాంగాన్ని మోసం చేయడమే

...ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్

...పట్టణంలో స్థానిక బస్టాండ్ వద్ద రాస్తారోకో,

సిఎం దిష్టిబొమ్మ దగ్ధం





**దేవరకొండ,20అక్టోబర్,ప్రభాతవార్త:** రైతులకు రైతు భరోసా లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చావు కబురు చెప్పిఎగగొట్టడం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయడమేనని బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం పట్టణంలోని బస్టాండ్ వద్ద కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ రాస్తారోకో నిర్వహించి అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్టే అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేసిన ప్రకటన బాధాకరమని అన్నారు.కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం చెబుతున్నారన్న కెసిఆర్ మాటలను కాంగ్రెస్ ప్రభుత్వం అక్షరాల నిజం చేసిందన్నారు. చేతకానితనంతో రైతన్నలను మోసం చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని విధాలుగా రైతులను ఏడిపిస్తున్న కాంగ్రెస్‌కు ఉసురు తప్పదని అన్నారు.కెసిఆర్ రూ 10వేల ముష్టి వేస్తున్నాడని చెప్పి తాము రూ.15వేలు ఇస్తామన్న మాట ఎక్కడ అన్నారు. రైతులకు ఎకరానికి రూ.75వేలు ఇవ్వడానికి పైసలు లేవుకానీ పేదల కడుపు కొట్టి రూ.50వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులు ఎక్కడివని విమర్శించారు. పచ్చి అబద్దాలు మోసాలతో రైతులకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను అరిగోస పెట్టడం సరికాదని ఆవేధన వ్యక్తం చేశారు. సకాలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి బోనస్ ఇవ్వాలని ,తక్షణమే రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేయాల్సిందేనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీ రైతు భరోసా ఇచ్చేవరకు రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల ఆంజనేయులు, చింతపల్లి సుభాష్,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రామావత్ నరసింహ, జానీబాబా, అప్రోజ్, రోహిత్‌రెడ్డి, సత్యనారాయణ, సూరి,రేణు,మధు,లక్ష్మణ్,కళ్యాణ్ నాయక్, రాములు,పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ప్రశాంతత


మత్స్య సొసైటీ చైర్మన్ మేకల కాశన్న



**డిండి,అక్టోబర్ 20,ప్రభాతవార్త** క్రీడలతో శారీరక ధారుఢ్యంతోపాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని డిండి మత్స్య సొసైటీ చైర్మన్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల కాశన్న పేర్కొన్నారు. డిండి మండల కేంద్రంలో జరిగిన డిసిసి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని,క్రీడలల్లో మంచి గుర్తింపునకు పొంది ఉన్నత క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో 56 జట్లు పోటీపడగా ఫైనల్‌లో చెరుకుపల్లి పెద్దతండగా, దేవతల్‌పల్లి తండా జట్లు పోటీపడగా పెద్దతండా ప్రథమ స్థానాన్ని గెలుపొందగా రూ.40వేల ప్రైజ్‌మనీని అందజేయగా, ద్వితీయ బహుమతిని దేవతల్‌పల్లితండా జట్టు గెలుపొందగా రూ.20వేల ప్రైజ్‌మనీని అందజేయగా, తృతీయ బహుమతిని డిండి డిసిసి టీం గెలుపొందింది. మ్యాన్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డును పెద్దతండాకు చెందిన పవన్‌కు దక్కగా, మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ అవార్డు నల్లగొండకు చెందిన చిన్నికి దక్కింది. ఈ సందర్భంగా విజేతలకు మేకల కాశన్న బహుమతులను అందజేశారు. ఈకార్య క్రమంలో వివిధ పార్టీల నాయకులు ఎ.టి.కృష్ణ, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, బొల్లె శైలేష్, వెంకటేష్, ఎం.ఏ.ఖలీమ్, గడ్డమీది సాయి, జయవర్ధన్, డిసిసి క్రికెట్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం దిష్టిబొమ్మ దహనం

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రైతుబంధు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమావత్ దస్రునాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో ధర్నా నిర్వహించి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దస్రునాయక్, రైబసా మాజీ అధ్యక్షడు కేసాని లింగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు మొండి చేయి చూపిందని అన్నారు. దసరాకు ఆడపడుచులకు కానుకగా చీరలు ఇవ్వలేకపోయారని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం రైతులకు రైతుబంధును విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండెబోయిన లింగం యాదవ్, రావుల వెంకటయ్య, పెద్దిశెట్టి సత్యం, నేనావత్ శంకర్‌నాయక్, పాండునాయక్, దాచేపల్లి నరేందర్, ముడిగె శేఖర్ యాదవ్, తోటపల్లి శ్రీను, తోటపల్లి నాని, గోవింద్ నాయక్, బీమ్లా నాయక్, కోటేష్ నాయక్, హరికృష్ణ, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ శ్రేణుల నిరసనలు

*డిండి,అక్టోబర్ 20,ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా ఎగవేతపై నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు డిండి మండల కేంద్రంలో ఆదివారం ధర్నా నిర్వహించి కాంగ్రెస్‌పార్టీ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు.ఈకార్యక్రమంలో డిండి టౌన్ బిఆర్ఎస్ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్, బలముల తిరుపతయ్య, పున్న లింగమయ్య,తండు చంద్రయ్యగౌడ్,గుర్రం సురేష్, ఎం డి రషీద్, పీర్ మహమ్మద్,గొడుగు శ్రీశైలం,ఎం డి బాసీత్,జయవర్ధన్,జంతుక



రెనయ్య, బలమూరు లక్ష్మయ్య,ఐలేష్ చారి, మునగపటి శ్రీను,పొలం శేఖర్,ఎం డి నజీర్,బద్దెల తిరుపతయ్య,తండు శ్రీనయ్య,అన్వర్, బికుమాండ్ల వినోద్ ,సాయి,జహంగీర్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# సందే మల్లమ్మ మృతి బాధాకరం

...మర్రు పాండురంగారావు

**చింతపల్లి,20అక్టోబర్,ప్రభాతవార్త:** సందే మల్లమ్మ మృతి బాధాకరం అని తెలంగాణ రాష్ట్ర పునర్దుదరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ నల్లగొండ జిల్లా మేనేజర్ మర్రు పాండురంగారావు అన్నారు.చింతపల్లి మండలం తీదేడు (వెంకటంపేట )గ్రామానికి చెందిన సందే మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ,మృతురాలి భర్త ఎల్లయ్యకు వెయ్యిరూపాయలు,25 కిలోల బియ్యం అందజేశారు.గ్రామంలో ఎవరు చనిపోయినా ఇదేవిదంగా ఆర్థిక సహాయం చేస్తూ ఆయన తన ఔదార్యాన్ని చాటుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో తీదేడు మాజి సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్, పల్లెటి నర్సింహ,సందే లక్ష్మయ్య, మల్లిగారి యాదయ్య, కాయితి శ్రీనివాస్‌రెడ్డి,సందే పెద్ద లక్ష్మయ్య,సందే యాదయ్య, సందే వెంకట్,గోసంగి శివ,తదితరులు పాల్గొన్నారు.






# మరోసారి దాతృత్వం చాటుకున్న మంత్రి కోమటిరెడ్డి

మృతి చెందిన గిరిజన విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సహాయం

డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ ద్వారా రూ. 50 వేలు అందజేత



**నల్లగొండ, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్థిక సహాయం అందజేసి మరోసారి తన దాతృత్వం చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని సాత్ తండాకు చెందిన రూపవత్ శిరీష (15) తొమ్మిదో తరగతి చదువుతూ రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగి అపస్మారత స్థితిలోకి వెళ్ళింది. దీంతో కుటుంబ సభ్యులు మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషయమించడంతో అక్కడి నుంచి చికిత్స కోసం నల్గొండ జిల్లా కేంద్ర ఆస్పత్రికి తీసుకువచ్చారు. చికిత్స పొందుతూ శిరీష ఆదివారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గిరిజన విద్యార్థిని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమైన విషయమన్నారు.

# ఘనంగా కాటమయ్య పండుగ వేడుకలు

*కట్టంగూర్,అక్టోబర్ 20,ప్రభాతవార్త*



మండలంలోని అయిటిపాములలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీకంఠ మహేశ్వరస్వామిసురమాంబ దేవి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా గౌడ కులస్తులు మోకు,ముస్తాదులు, బోనాలను సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వీరేశం వెంట మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ సర్పంచి బెజవాడ సరోజనసైదులు, పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉన్నారు.

# రైతు రుణమాఫీ, రైతు భరోసాకు నిధులు విడుదల చేయాలి

..బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**చండూరు,20అక్టోబర్,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహ అధ్యక్షులు కెటిఆర్ ఆదేశానుసారం మునుగోడు నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సూచనతో ఆదివారం రైతు రుణమాఫీ,రైతు భరోసా వెంటనే ప్రతి లబ్దిదారునికి అందించేలా నిధులు వి డుదల చేయాలని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా చండూరు పట్టణంలోని చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోపార్టీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు రైతులను ,ప్రజలను వివిద రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా రైతులకు లబ్దిదారులందరికీ రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా నిధులు విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్తపాటి



సతీష్, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కురపాటి సుదర్శన్, మండల పార్టీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్ మండల పార్టీ మాజి అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, బిఆర్ఎస్ జిల్లా నాయకులు తేలుకుంట్ల చంద్రశేఖర్,, మండల నాయకులు గండూరి నరేష్, భూతరాజు వెంకన్న, ఇడికోజు నాగరాజు, మండల, మున్సిపాలిటీ ముఖ్య నాయకులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మునుగోడు




## సమాచారహక్కు చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులుగా ..కర్నాటి శ్రీహరి నియామకం

*చండూరు,20అక్టోబర్,ప్రభాతవార్త:*



నాంపల్లి మండలానికి చెందిన ఉన్నత విద్యావంతుడు ,సామాజిక ఉధ్యమ నాయకుడు కర్నాటి శ్రీహరి సమాచార హక్కు చైతన్య వేదిక జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితు లయ్యారు.ఆదివారం ఈ మేరకు చండూరు మండల కేంద్రంలో సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి చేతులమీదుగా శ్రీహరి నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాల హెచ్ఎంను తక్షణమే సస్పెండ్ చేయాలి

..ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్



**చండూరు,20అక్టోబర్,ప్రభాతవార్త:.** మహిళా మద్యాహ్న భోజన కార్మికులను అసభ్యకరంగా దూషించిన చండూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాద్యాయుడిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం చండూరు మండల ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్య దర్శులు ఆకారపు నరేష్ ,ఖమ్మంపాటి శంకర్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించాల్సిన చండూరు గెజిటెడ్ ప్రధానోపాద్యాయులు పేద మద్యతరగతి విద్యార్థులకు మద్యాహ్న భోజనం వండిపెడుతున్న కార్మికులను మహిళలు అని చూడకుండా ఇష్టానుసారంగా అసభ్యకర,అవమానకర పదాలతో దూషిస్తూ ,వారిని కించపరిచేవిదంగా వ్యవహరించారని అతనిపై తగిన విచారణ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి,కలెక్టర్ స్పందించాలని కోరారు.ఈ సమావేశంలో స్పందన, ప్రణవి, నవదీప్, కిరణ్, మున్నా,జోసెఫ్, వంశి పాల్గొన్నారు.

## రైతు భరోసాను వెంటనే ఇవ్వాలి

...టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా,రాస్తారోకో

*మర్రిగూడ,20అక్టోబర్,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను వెంటనే ఇవ్వాలని మర్రిగూడ మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా ,రాస్తారోకో నిర్వహించారు.మర్రిగూడ చౌరస్తాలో ఇందిరాగాంధీ విగ్రహంవద్ద బైఠాయించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమఊలు చేయాలని,రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని కోరారు.అనంతరం ర్యాలీ నిర్వహించి పలు నినాదాలతో ప్రభుత్వాన్ని ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోటకూర శంకర్, మాల్ మార్కెట్ మాజి చైర్మన్ దంటు జగదీశ్వర్, రామాపురం మాజి ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్; పిఎసిఎస్ చైర్మన్ యాదయ్యగౌడ్,మునగాల నారాయణరావు, మారవోని వెంకట్,రాపోలు .కొల్కలపల్లి యాదయ్య, యాదగిరి, చెరుకు శ్రీరాములు,యాదగిరిరావు, సంతోష్ యాదవ్,ముదం శ్రీను, రాందాస్, రాములు, భిక్షం, మాధవరెడ్డి, వెంకటయ్య, రాములు, ముత్యం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం

..దొంతం చంద్రశేఖర్‌రెడ్డి

**చింతపల్లి,20అక్టోబర్,ప్రభాతవార్త:** రుణమాఫీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాలం రైతు భరోసా ఎగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ సిఎం దిష్టిబొమ్మను దహనం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎకరానికి 15వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ రైతులకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం అయ్యిందని రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు.ఎన్నికల్లో రైతులకు రుణమాఫీ ఆశచూపి విస్మరించిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లంకి చంద్రశేఖర్, పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, రైతు విభాగం అధ్యక్షులు మర్రు రామారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమావత్ రమావత్ కొండల్ నాయక్ ,బిఆర్ఎస్ నాయకులు దండేటికార్ మోహన్,ఎండి



ఖాలేద్, నల్ల శంకర్,సిమర్ల కృష్ణ యాదవ్, ఉప్పల యాదయ్య, తిరుమణి పాపయ్య, కాయితి బుచ్చిరెడ్డి, రమావత్ మాంత్య నాయక్, వంకుడవత్ బాల్‌సింగ్, జర్పుల రాజు,మల్లోజు గోపి ,ధన్‌రాజ్, సిద్ధస్వామి, బద్రి ,అంజి ఆరెకంటవి మురళి, గార్లపాటి రవిచంద్ర, కోటమరి బాబు,సమ్మిడి జంగారెడ్డి, వింజమూరి అబ్బయ్య, వరికుప్పల కృష్ణ,రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గంలో పర్యటించనున్న ఎమ్మెల్యే బాలు నాయక్

*దేవరకొండ,20అక్టోబర్,ప్రభాతవార్త:*



నేడు ఎమ్మెల్యే బాలు నాయక్ దేవరకొండ నియోజకవర్గంలో పర్యటించనున్నారు.ఉదయం 9:30కి చింతపల్లి మండలం కుర్మేడు గ్రామం వద్ద వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం 10గంటలకు చింతపల్లి మండల కేంద్రంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 11 గంటలకు వ్యవసాయ మార్కెట్ మొదటి పాలక వర్గ సమా వేశంలో పాల్గొననున్నారు.మద్యాహ్నం 1:30కి చందంపేట మండలం దేవరచెర్ల గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతావత్ లక్ష్మానాయక్ 9వ రోజు కార్యక్రమంలో పాల్గొని,అదే మండలంలో మద్యాహ్నం 3 గంటలకు పోలేపల్లి గ్రామంవద్ద వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రతినిధులు , పార్టీ నాయకులు, కార్యకర్తలు ,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## యాదవసంఘం నూతన కమిటీలకు శ్రీకారం

*చింతపల్లి,20అక్టోబర్,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో అఖిల భారత యాదవ సంఘం మహాసభలు జరుగుతున్న సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల హాజరై మాట్లాడారు.చింతపల్లి మండలంలోని 31 గ్రామపంచాయతీలకు కలిపి ఈ నెల 27న మండల కమిటీ నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమానికి యాదవ ప్రజానీకం హాజరు కావాలని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుధాకర్‌యాదవ్, మండల్ నాయకులు జంగిటి నరసింహ యాదవ్, శివర్ల రమేష్ యాదవ్, దాసరి శ్రీనివాస్ యాదవ్, వెంకటయ్య యాదవ్, కడారి శ్రీనివాస్‌యాదవ్, జగదీష్ యాదవ్, బైకని రాములు యాదవ్,గొడుగు శ్రీనివాస్ యాదవ్, కొండల్ యాదవ్, బాబు యాదవ్, రాజు, రమేష్, శ్రీను,మల్లేష్, జంగయ్య, యాదయ్య, అంజయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడు బిచ్యానాయక్ కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

*మర్రిగూడ,20అక్టోబర్,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండలం కొండూరు ఫీల్డ్ అసిస్టెంట్ బిచ్చా నాయక్ బైక్ యాక్సిడెంట్‌లో మృతి చెందాడు.అతనికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు.తనతోపాటు చదువుకున్న 10వ తరగతి 2008 బ్యాచ్ మిత్రులు అందరూ కలిసి మృతుడి కుటుంబానికి 55వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు.అదేవిదంగా 5వేల రూపాయల విలువలగల నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి మిత్రుడి మరణం బాధ కలిగించిందని,కుటుంబానికి ఎలాంటి అవసరమున్నా మాకు తెలిపితే చేయూతనందిస్తామని వారికి ధైర్యం కలిగించారు.

## రెండు కుటుంబాలకు సహాయం అందించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

*నకిరేకల్ 20 ప్రభాతవార్త*

నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు మరొకసారి దాతృత్వం చాటుకోని మిర్యాలగూడ బొక్కమంతలపాడుకు చెందిన వంశీకృష్ణ ఖమ్మంలో పౌరోహిత్యం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. తల్లి శ్రీదేవి మేనెంజెటిస్ (మెదడుకు సంబంధించిన) వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్సకి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకోని నకిరేకల్‌కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు. రూ.20,200 ఆర్థికసాయం అందించారు. హైదరాబాద్ జిల్లెలిగూడకి చెందిన శ్రీకాంత్ చారి నిరుపేద కుటుంబం. రెండు కిడ్నిలు ఫేయిల్ అవడంతో తల్లికి కిడ్నీ ఇస్తానని ముందుకు వచ్చింది. చికిత్సకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకోని రూ.20,200 సహాయం అందించారు. మొత్తం రెండు కుటుంబాలకు కలిపి 40 వేల 400 రూపాయలు ఆర్ధికసాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్ ఫౌండేషన్



ఫౌండర్ కర్నాటి నరేష్, బొడకుంట శ్రీనివాస్, బోల్లేని నవీన్, వంశీకృష్ణ చార్యులు పాల్గొన్నారు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఫౌండర్ కర్నాటి నరేష్ మాట్లాడుతూ మేము ప్రతి నెల 200 రూపాయలు జమ చేస్తూ వచ్చిన డబ్బులతో ఇలాంటి ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయం అందిస్తున్నామని తెలిపారు. వీళ్ల చేస్తున్న మంచి పనిని అందరు అభినందిస్తున్నారు.

## సిమెంటు పరిశ్రమను ఏర్పాటు చేయొద్దు

*చిట్యాల రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి రామన్నపేట గ్రామాల మధ్య నెలకొల్పనున్న అంబుజా సిమెంటు పరిశ్రమ ఏర్పాటును ఉపసహాకరించుకోవాలని పెద్దకాపర్తి గ్రామస్తులు ఆదివారం ఆగ్రామంలో ఏర్పాటు చేసుకున్న సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ సిమెంటు పరిశ్రమ ఏర్పాటుతో తీవ్రమైన వాతావరణ కాలుష్యంతో పాటుగా ప్రజలకు అనారోగ్య సమస్యలు ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. ఇకపై గ్రామస్తులకు అనారోగ్యానికి కారణమయ్యే వ్యవసాయ పంటలను నాశనం చేసే పరిశ్రమల ఏర్పాటుకు సహకరించకూడదని గ్రాస్తులు పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన రామన్నపేట లో జరగనున్న సిమెంటు పరిశ్రమ ఏర్పాటు ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్తులంగా పాల్గొని వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమలో ఆ గ్రామ మాజీ సర్పంచులు



కందిమళ్ళ శిశుపాల్ రెడ్డి, మర్రి జలంధర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాటం వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ పోట్లపల్లి చిన్నస్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చేకూరి గణేష్ మాదిగ, మండల బీజేపీ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ్మాగౌడ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, పొట్లపల్లి రవి, ఆవుల జానయ్య, మాచర్ల యాద గిరి, నీలా ఐలయ్య, తెల్సూరి సైదులు, దూదిగామ అంజయ్య, పున్న విష్ణు, ఏర్పుల రాకేష్, బండారి వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి ప్రజావాణి కార్యక్రమం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఇక నుండి మండల స్థాయిలో నిరవ్హించాలనే కలెక్టర్ ఆదేశానుసారం నేడు మండల కేంద్రంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.అన్ని శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, ద్వితీయ స్థాయి అధికారులు అయిన ఎంపిఓ, ఎంఏఓ, ఎంఇఓ,ఐసిడిఎస్, వ్యవసాయ,ఆరోగ్య తదితర అన్ని శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొని ప్రజల దరఖాస్తులను స్వీకరించి అక్కడిక్కడే గానీ వీలైనంత త్వరితగతిన కానీ ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.ఎల్ఆర్ఎస్, వరి ధాన్యం సేకరణ, వపమహోత్సవం, పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులు, సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్యం, ఇందిరమ్మ కమిటీలు వంటి అంశాలను అంజెడాగా ప్రకటించారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని తమ దరఖాస్తులను మండల స్థాయి అధికారులకు అందజేయాలని కోరారు

## అన్నదాతల ఉసురుతో ప్రభుత్వం పతనం ఖాయం



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త** ప్రజలకు అన్నం పెట్టే రైతులంటే కాంగ్రెస్ పార్టీకి ఏ కోశానా ఈ సమంత కూడా లెక్క లేకుండా పోయిందని, వారికి ఇచ్చిన మాట నెరవేర్చకుండా పూటకో మాట రోజుకో వాగ్దానంతో రైతాంగాన్ని పక్కదారిపట్టిస్తూ పబ్బం గడుపుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనానికి సమయం ఆసన్నమైందని జిల్లా గ్రంధాలయ మాజి ఛైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి అన్నారు.గత పది నెలలుగా రుణమాఫీ , రైతు భరోసా పథకాలపై ఒక్కో మంత్రి ఒక్కో రకంగా మాట్లాడుతున్న తీరే కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులంటే ఎంత చిన్నచూపో తేటతెల్లం చేస్తుందని అన్నారు.సాధుస్వభావులైన రైతులు రోడ్లెక్కరు, ఉద్యమాలు చేయలేరనే ధీమాతో చేసిన వాగ్దానాలను తుంగలోకి తొక్కి మోసం చేస్తే రాబోయే ఎన్నికల్లో రైతులే కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని ఆయన అభిప్రాయపడ్డారు.ముఖ్యమంత్రి మాత్రం క్యాబినేట్‌ను పట్టించుకోకుండా తన దారిన తానే పాలన సాగిస్తున్నారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## గుండ్రాంపల్లి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

*చిట్యాల రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని అదివారం నిర్వహించారు. అనంతరం ఎన్నికల అధికారి రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బొడిగె యాదయ్య సమక్షంలో సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గండూరి వెంకటేశ్వర్లు, నూతన అధ్యక్షుడిగా మారుపాక అంజయ్య, ఉపాధ్యక్షులుగా రెడపాక యాదయ్య, ప్రధానకార్యదర్శిగా గరిషె అంజయ్య, కోశాధికారిగా పంతంగి వెంకటేశం, అసోసియేట్ ప్రెసిడెంట్స్‌గా ఎల్లంకి జగదీశ్వరచారి, పెద్దగోని సుజాత, ఎండి యూసుఫ్, సహాయ కార్యదర్శులుగా గరిషె రామస్వామి, చెరుకు లింగస్వామి, దుబ్బ శివలింగం, బస్సు శంకరమ్మ, సాంస్కృతిక కార్యదర్శిగా అన్నెబోయిన రమేష్‌లతో పాటు మరో మందిని వివిధ హోదాల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోతబత్తుల వెంకన్న, యెల్లంకి పురుషోత్తమచారి, గోపగోని శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎస్ఐగా రుద్రు క్రాంతికుమార్



**తుంగతుర్తి 20 ప్రభాతవార్త** తుంగతుర్తి ఎస్ఐగా రుద్రు క్రాంతి కుమార్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన నల్గొండలోని మహిళ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఏడుకొండలు సూర్యాపేట (విఆర్)కు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు.




## గడగోజు వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థికసాయం

*నకిరేకల్ 20 ప్రభాతవార్త*



నకిరేకల్ మున్సిపాలిటీ 16వ వార్డు నందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గడగోజు వెంకటేశ్వర్లు పరామర్శించి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పంపిన ఆర్థికసాయాన్ని మున్సిపల్ ఛైర్మెన్ రజిత-శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యాసారపు వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకలు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేములపై చిరుమర్తి విమర్శలు చేయడం సరికాదు

కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు చెరుకు స్వామి గౌడ్



**చిట్యాల రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అధికారాన్ని అ డ్డం పెట్టుకొని నాటి వివక్ష పార్టీ కార్యకర్తలను వేధింపులకు గురిచేసిన చిరుమర్తి లింగయ్య నేడు ఎమ్మెల్యే వేముల వీరేశంపై అసత్య ఆరోపణలు, విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల నాయకుడు చెరుకు స్వామి గౌడ్ అన్నారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేస్తున్న ఎమ్మెల్యేను విమర్శించడమంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో చిరుమర్తి మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## ఆపదలో అండగా నిలిచిన మిత్రులు

శంకరయ్యకు రూ. లక్ష నగదు అందజేసిన పదోతరగతి స్నేహితులు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన అవిశెట్టి శంకరయ్య కుమారుడు వినేష్ ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందాడు. దీంతో శంకరయ్యతో కలిసి గుండ్రాంపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన మిత్రులు అంతాకలిసి రూ. లక్ష జమ చేశారు. ఆదివారం సుంకెనపల్లిలోని మిత్రుడి ఇంటికి వెళ్లి శంకరయ్యను పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యాన్ని కల్పించి రూ. లక్ష నగదు ఆర్థిక సాయంగా అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పదోతరగతి స్నేహితులు పాలెం మల్లేష్ గౌడ్, నందగిరి శ్యామ్, బాతరాజు రవీంధర్, బల్గూరి సరేష్, రాచకొండ శ్రీనివాసులు, మారం శంకర్ రెడ్డి, బల్గూరి వెంకటేష్, బత్తుల సైదులు, లగ్గొని వెంకటేష్, నందగిరి మహేష్, మొహమ్మద్ వాజీద్, శ్రవణ్, వెంకటేష్, రెడపాక శంకర్, జాని, నజీర్, శ్రీశైలం పాల్గొన్నారు.



## రైతులకు రుణమాఫీ వెంటనే చేపట్టాలి : సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి

**చౌటుప్పల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

అధికారమే లక్ష్యంగా రైతులను, ప్రజలను మోసం చేస్తూ అమలుకు నోచుకోని హామీలు గుప్పించి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సూచన మేరకు ఆదివారం స్థానిక బస్టాండ్ ముందు జాతీయ రహదారిపై రైతుల రుణమాఫీ, రైతు బరోసాను వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ, బీమా, పంట సాగు సహాయం తదితరాలను విస్మరించి నేడు రైతులను నట్టేట ముంచిందన్నారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన హామీలను విస్మరించి వారి సంక్షేమాన్ని తుంగలో తొక్కిందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారన్నారు. ధర్నా విషయాన్ని తెలుసుకున్న పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ పోలీసు సిబ్బందితో అక్కడికి వచ్చి ధర్నా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకుని రాకపోకలను సుగమమం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ మాదవరెడ్డి, గుండెబోయిన వెంకటేశం, తాదూరి పరమేష్, ఊదుగు మల్లేశం, తోర్పునూరి నర్సింహా, రఘు, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, దుబ్బాక రాకేష్‌రెడ్డి, గుండెబోయిన జానీ, బాతరాజు యాదయ్య, చిన్నం బాలరాజు, గంగదేవి రమేష్, బండి నర్సింహా, మునుకుంట్ల నర్సింహా, లింగస్వామి, శేఖర్, పిన్నింటి శ్రీధర్‌రెడ్డి, కరంటోతు భాస్కర్, నరేష్, శ్రీకాంత్ తదితరులున్నారు.



## అనాజిపురం చెరువులోకి గోదావరి నీళ్లు తెప్పించాలి

### -సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

**భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):**

అనాజిపురం చెరువులోకి గోదావరి నీళ్లను తెచ్చి రైతాంగానికి, సాగు, త్రాగునీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సీపీఎం 11వ గ్రామశాఖ మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిదిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ.. ఆనాడు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అనాజిపురం పరిధిలోని గ్రామాలకు సాగునీరు లేక ఎడారిగా మారితే ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని




బునదిగాని కాలువ కోసం పోరాడి సాధించామని, నేడు పాలకుల తప్పిదాల వల్ల మూసి నీరు వదలడంతో కాలకుట విషముగా మారి ప్రజల బతుకులు ఆగమవుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. మూసీ మురికి నీరుతో పండిన పంటలు విషమయంగా మారి ప్రజలు అనారోగ్యాలకు గురై అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని శాస్త్రవేత్తలు సైతం అంగీకరించారని, ప్రత్యామ్నాయంగా అనాజీపురం చెరువులోకి గోదావరి జలాలు అందించటానికి అవకాశం ఉందని తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి ఈ ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలని, వీటి సాధన కోసం ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సీనియర్ నాయకులు ఏదునూరి మల్లేశం, మండల పార్టీ కార్యదర్శి దయ్యాల నర్సింహ, మాజీ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ పాల్గొని మాట్లాడగా ఇంకా గ్రావ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, కొండపురం యాదగిరి, కదారి కృష్ణ, ఎండి.షాబుద్దీన్, బొల్లెపల్లి స్వామి, వెంకటస్వామి, మొగిలిపాక సుధాకర్, ఎండి. ముస్తఫా, ఎండి.అఫ్జల్, రఫీక్, ఏదునూరి జమ్మయ్య, పోషాలు, గంగనబోయిన పాండు, గంగనబోయిన రాజు, విక్షపతి, కృష్ణ పాల్గొన్నారు.

## కొండమడుగు పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**బీబీనగర్, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థి దవలోని తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఏఏ వృత్తుల్లో స్థిరపడ్డారు, సాధించిన విజయాలను వేదికపై పంచుకున్నారు. కొండమడుగు ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు 25 సం.రాల తర్వాత ఆదివారం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇన్ని సం.రాల త ర్వాత నాటి స్నేహితులు కలుసుకోవడం వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, సత్తిరెడ్డి, శ్రీనివాసులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. సాయంత్రం వరకు సందడిగా గడిపారు. వేడుకల్లో పూర్వ విద్యార్థులు పంజాల ఆంజనేయులుగౌడ్, కడెం బీరప్ప, దొంతు భాస్కర్, బండమీది భాస్కర్, గాండ్ల అశోక్, కురుమిళ్ల ప్రవీణ్, కురుమిళ్ల గణేష్, దర్వాజా నరేష్, నాగ చారి, సోమ్ శ్రీనివాస్, గుజ్జ బాలరాజు, జవాజి రమేష్, గణేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అరుణ జ్యోతి, అనిత, జ్యోతి, కృష్ణవేణి తదితరులున్నారు.



## పోలీసు ఫ్లాగ్ డే

**ప్రభాతవార్త, సూర్యాపేట :**

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కోరారు. అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్‌డే సందర్భంగా జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరులకు గణ నివాళ్ళు ఘటించనున్నారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యుల సమక్షంలో వారి చిత్రపటాలకు నివాళి ఘటిస్తారు. ఈ కార్యక్రమాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు పోలీసు సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తూ పోలీసు అమరవీరుల త్యాగాలను వివరిస్తూ ప్రజలకు అవగాన కల్పిస్తారు. పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, ఉత్సాహవంతులైన వారికి ఫోటోగ్రఫీ వీడియో గ్రఫీ పోటీలు ఉంటాయి. అమరులకు స్మరిస్తూ క్యాండిల్ ర్యాలీలు, సైకిల్ ర్యాలీలు నిర్వహిస్తారు. రక్తదాన శిబిరాలు నిర్వహిస్తారు. పోలీసు విధులు గురించి పోలీస్ ఓపెన్ హౌస్ ద్వారా వివరిస్తారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు పాల్గొనాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కోరారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్‌ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతులకు ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి, రుణమాఫీ చేయకుండా, వరికి బోనస్ ఇవ్వకుండా, తెలంగాణ సబ్బండ సమాజానికి ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివారం భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని రాయగిరి మోత్కూర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని, మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉండి కేసీఆర్ ప్రభుత్వంపైన దుమ్మెత్తి పోసిన రేవంత్ రెడ్డి నేడు ప్రజలందరినీ మోసం చేసి మోసపూరిత హామీలతో రైతులను, తెలంగాణ సమాజాన్ని మోసం చేసి అరాచక పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్‌కి రోజులు దగ్గరపడ్డాయని దుయ్యబట్టారు. ఈ





కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండల పార్టీ అధ్యక్షులు బీమ చందర్ గౌడ్, మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కొంతం యాకోబ్ రెడ్డి, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, స్థానిక ఎంపీటీసీ యాస కవిత, మాజీ మండల అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు లగ్గాని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల కుటుంబానికి సాయం

### -25 వసంతాల ఆత్మీయ స్నేహం

### -1998-99, 5వ తరగతి బ్యాచ్ విద్యార్థులు

**.భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

తమతో బాల్యంలో చదివిన స్నేహితులు నేడు భర్తలను కోల్పోయి కష్టాల్లో ఉన్న స్నేహితులకి అండగా ఉండాలని తలచి చిరుసాయం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. భూదాన్ పోచంపల్లి పురపాలక పరిధిలోని ముక్తపూర్ గ్రామానికి చెందిన 1998-99, 5వ తరగతి బ్యాచ్ విద్యార్థులు వారంతా స్నేహితులు.. చిన్నప్పుడు కలిసి చదువుకున్నారు. పెద్దయ్యాకా తమ మైత్రిని మరువలేదు. ఇటీవల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 25 వసంతాల ఆత్మీయ సంబరాలు జరుపుకున్నారు. ఆరోజు చిన్ననాటి స్నేహితుల్లో కవిత, మంగ ఇద్దరు భర్తలను కోల్పోయారు అనే వార్త తెలుసుకొని చాలా బాధపడ్డారు. కష్టాల్లో ఉన్న స్నేహితులకి అండగా ఉండాలని పూర్వ విద్యార్థులు తలచి స్వయంగా వాళ్ల ఇళ్ల వద్దకు వెళ్లి ఒక్కొక్కరికి 11 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల 1998-99 బ్యాచ్ స్నేహితులు పాల్గొన్నారు.



# చెరువులోకి నీళ్లు చేరేదెలా ..

### ...ఫీడర్ ఛానల్స్‌ను మూసివేసిన వైనం

### ..రబి సాగుకు నీరు అందేదెలా..

### ...పట్టించుకోని రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు

చింతపల్లి,20అక్టోబర్,(ప్రభాతవార్త):

చింతపల్లి మండల కేంద్రంలోని చెరువులకు నీరు అందించే ఫీడర్ ఛానల్‌లకు కొందరు తమ స్వార్థం కోసం కట్టలు ఏర్పాటు చేసుకొని వలలు కట్టడంతో చెరువులోకి నీరు చేరేదెలా అని ఆయకట్టు రైతులు బెంబేలెత్తుతున్నారు.మండల కేంద్రంలోని పెద్ద చెరువుకు పై ప్రాంతంలో ఉన్న అసిరెడ్డిపల్లి,సుద్దపల్లి తదితర ప్రాంతాల వాగులనుండి వర్షాలు విస్తారంగా కురిసినప్పుడు నీరు పుష్కలంగా చేరుతుంది.దాంతో ఆయకట్టు రైతులు సుమారు 600 ఎకరాలకు నీరు అందించే చిన్న చెరువు పెద్ద చెరువులకు నీరు రాకుండా పోతుందని రైతులు వాపోతున్నారు.కొంతమంది ఫీడర్ ఛానల్స్‌కు అక్రమంగా తమ స్వార్థం కోసం వలలు కట్టి అవతల నీరు ఇవతలకు రాకుండా కట్టలు వేయడంతో కల్వర్టులు శిథిలమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని తెలుస్తోంది.దీంతోపాటు పై ప్రాంతంలో వరద వచ్చిన సమయంలో చెత్తా చెదారం పూర్తిగా కల్వర్టులకు చేరుకొని కల్వర్టులు పూర్తిగా మూసుకుపోయే ప్రమాదం ఉందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.అయితే చెరువులో ఉన్న చేపలు వరద నీటికి ఎదురు పోకుండా ఉండటం కోసం కొందరు స్వార్థపరులు ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా కల్వర్టులను మూసి వేయడం సరైందికాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో కల్వర్టులకు వేసిన కట్టలను వలలను తీసివేయకపోవడంపై ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో వలు అనుమానాలకు దారి తీస్తుందని రైతులు భావిస్తున్నారు.సంబంధిత అధికారులు తరచుగా చెరువుల పర్యవేక్షణ చేయకపోవడంతో చెరువులకు నీరు అందించే ఫీడర్ ఛానల్స్ మూసుకు పోతున్నాయని రబి సాగుకు నీరు అందేదెలా అని ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కోని ఫీడర్ ఛానల్స్‌కు అడ్డంగా వేసిన కట్టలు వలలను తొలగించి సదరు వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ..తహసీల్దార్ ప్రమీల

త్రిపురారం,20అక్టోబర్,(ప్రభాతవార్త):

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన సన్నధాన్యం కొనుగోలు నిమిత్తం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యాం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గజాల ప్రమీల అన్నారు.స్థానికంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతుతోపాటు ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తుందని ప్రభుత్వ నిబంధనలను పాటించి రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరతోపాటు బోనస్ పొందాలన్నారు.మండలంలోని పెద్దదేవులపల్లి, త్రిపురారం,మాటూరు పలుకుతండా గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారన్నారు. అందులోభాగంగానే సహకార శాఖ అధికారులు రాగడప, బడాయిగడ్డ త్రిపురారం తదితర గ్రామాల్లో ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, ఐకెపి ఆధ్వర్యంలో మాటూరు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం రాక కొరకు నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేశారన్నారు.మధ్యదళారులను ఆశ్రయించకుండా రైతులు తాము పండించిన పంటలను కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధరతోపాటు బోనస్ పొందాలన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన సన్నరకం వంగడాలను గ్రేడ్ ఏ కింద నిర్ధారించి 2320 మద్దతు ధర, సాధారణ రకం 2300లతోపాటు అదనంగా ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ అందిస్తుందన్నారు.మిల్లుల వద్ద విక్రయించిన సన్నరకం ధాన్యానికి ఎలాంటి బోనస్ వర్తించదని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అన్నారు.



# బ్యాటరీ వాహనం కోసం వేచివుండు షెడ్డును ప్రారంభించిన ప్రభుత్వ విఫ్ బీర్ల

### -విరాళాల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

### -మొదటి విరాళంగా రూ.1,00,116 అందజేశారు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట కొండపైన వయోవృద్ధులు, దివ్యాంగులు, చిన్న పిల్లల తల్లులు బ్యాటరీ వాహనం



కోసం వేచి ఉండు షెడ్డును ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వృద్ధులను బ్యాటరీ వాహనంలో ఎక్కించుకొని కొండపైకి తీసుకొని వెళ్లారు. అనంతరం యాదగిరిగుట్ట దేవస్థానానికి దాతలు అందించే విరాళాల సేకరణ కోసం ప్రత్యేకమైన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి విరాళంగా రూ.లక్ష నూట పదహారులను దేవస్థానానికి అందజేశారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్‌జి పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా కార్యవర్గంలో పలువురికి చోటు

త్రిపురారం,20అక్టోబర్,(ప్రభాతవార్త):

తెలంగాణ నాన్ గెజిటెడ్ పంచాయతీ కార్యదర్శుల ఫోరం నూతన కార్యవర్గంలో మండలానికి చెందిన పలువురు పంచాయతీ కార్యదర్శులకు స్థానం లభించింది.శనివారం నల్లగొండ జిల్లా సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఈ మేరకు నియామకాలు జరిగినట్లు తెలిపారు .మండలంలోని సత్యనారాయణపురం పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నవి.శివ సంయుక్త కార్యదర్శి 1గా,లచ్చతండా పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న గండమళ్ల విజయ జిల్లా కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఎన్నికల అధికారి ,సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.దశరథ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.మూడేళ్ల పదవీకాలంతో నియమితులైన వీరు పంచాయతీ కార్యదర్శుల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరి సహకారంతో పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం,హక్కుల సాధనకొరకు ఐక్యంగా పని చేస్తామన్నారు.జిల్లా కార్యవర్గానికి ఎంపికైన వారిని పలువురు పంచాయతీ కార్యదర్శులు అభినందించారు.






# ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

మఠంపల్లి అక్టోబర్ 20 (ప్రభాతవార్త)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బద రీనారా యణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు



# గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం

(ప్రభాతవార్త, సూర్యాపేట :

గీత కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి చలించి వారి పక్షాన నిలబడి పోరాటాలు చేశారని తెలంగాణ రాష్ట్ర గీత పనివారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సిపిఐ ఆఫీస్ కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో 67వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు గీత పనివారాల సంఘం వ్యవస్థాపకులు మాజీ ఎంపీ దివంగత నేత బొమ్మగాని ధర్మబిక్షం చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1957 వరంగల్ జిల్లా గార్ల గ్రామంలో తొలి సంఘంగా ఏర్పడిందని ఆయన అన్నారు. గీత వృత్తిని నిర్వీర్యం చేసేందుకు గతంలో ఎన్నో కుట్రలు జరిగాయని ఆ కుట్రలను బొమ్మగాని ధర్మభిక్షం తిప్ప కొట్టారని ఆయన అన్నారు. ఆయన ఒక కులానికి చెందిన వాడు కాదని ఆయన జీవితకాలం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేశారని తెలిపారు. గీత కార్మికుల అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి తాటి చెట్లను పెంచే విధంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పటం హర్షనీయమని అన్నారు. జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా గీత కార్మికులను ఐక్యం చేసి వారి పక్షాన పోరాటాలు చేశారని అన్నారు. పార్టీలు వేరైనా గీత కార్మికులు తమ వృత్తి అభ్యున్నతికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. గీత పని వారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ మాట్లాడుతూ గీత కార్మికుల పిల్లలను ఉన్నత విద్యావంతులుగాతయారుచేసి అన్ని రంగాలలో రాణించేలా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు 10 లక్షలు నష్టపరిహారం చెల్లించడంతో పాటు గీత కార్మికులకు 5 వేల రూపాయల పింఛన్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ధర్మ భిక్షం వర్ధంతి, జయంతిని అధికారంగా జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయుడు, తోట్ల ప్రభాకర్, తొగిరి మురళి, అనంతుల జానయ్య, బొడ్డు రామచంద్రయ్య, ఎల్‌పిసి వెంకటరెడ్డి, జానయ్య, దొంతగాని సత్యనారాయణ, బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, విష్ణు, బూర లింగయ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుపదార్ధాలకు దూరంగా ఉండాలి

**-మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్‌రాజు**

*మిర్యాలగూడ, అక్టోబర్ 20 ప్రభాతవార్త*

మాదకద్రవ్యాల ప్రభావంపై తల్లిదండ్రులతో పాటు పిల్లలకు కూడా అవగాహన అవసరమని మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్‌రాజు అన్నారు. అదివారం స్థానిక కైరేలి పాఠశాలలో మిర్యాలగూడ షీటీమ్, జనయేత్రి ఫౌండేషన్ అధ్వర్యంలో డ్రగ్స్, అన్లైన్ బెట్టింగ్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన పాల్గొని మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు దూరండా ఉండాలని, మత్తుకు బానిసలై తమ భవిష్యత్‌ను నాశనంచేసుకోవద్దన్నారు. విద్యార్ధి దశ నుంచి తమ లక్ష్యాలను నిర్ణయించుకొని అ దిశగా పయనించాలన్నారు. ప్రభుత్వం మాదకద్రవ్యాల అక్రమ రవాణాదుర్వినియోగంపై చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత అన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడకుండా తల్లిదండ్రులు తగు చర్యలు తీసుకోవాలని, యువత చెడు వ్యసనాలకు అలవాటుపడి తమ జీవితాలనునాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకొని ఇప్పటి నుంచే మ భవిష్యత్‌కు మంచి పునాదులు వేసుకోవాలనిసూచించారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే ఎలాంటి




వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా ట్రోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ షీటీమ్ ఎస్ఐ నరేష్, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్‌షరీఫ్, ఎఎస్ఐలు ప్రభాకర్, తబితా, బిక్షమయ్య, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కొర్ర కృష్ణకాంత్‌నాయక్, వెంకట్‌రావ్, పల్లె కిశోర్‌కుమార్, తాజ్‌బాబా, కృష్ణ, శ్రీధర్‌గౌడ్, డాక్టర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఇచ్చేంత వరకు ఉద్యమం అగదు

**-మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు**

*మిర్యాలగూడ, అక్టోబర్ 20 ప్రభాతవార్త*

రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా రైతులకు అందింత వరకు బారాస రైతులకు అండగా ఉద్యమిస్తుందని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, టిఅర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ప్రస్తుత వానాకాలం పంటకు రైతు భరోసా లేనట్లే నన్న సంబంధితమంత్రి వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తూ అదివారం పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం నుండి సాగర్‌రోడ్డు, అర్టీసి బస్టాండ్ మీదుగా రాజీవ్‌చౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టి పార్టీ శ్రేణులు, రైతులు అభిమానులు ప్లేకార్డులు చేతబూని నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అసంబద్దమైన అమలుకు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటి అమలులో విఫలమెందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలతో ప్రజాపక్షంగా ఏర్పడి అలుపెరగని పోరాటం చేస్తామన్నారు. వ్యవసాయ పెట్టుబడి సాయాన్నిరైతు భరోసాగా ప్రకటించిన ప్రభుత్వం ఎకరాకు ప్రతి ఏటా రూ.15వేలు ఇస్తామని చెప్పి మాట తప్పిన ప్రభుత్వానికి



ప్రజలే బుద్ది చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధుసమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ జిల్లా వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాయకులు నాగార్జునాచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, మోసిన్‌అలీ, పాలుట్ల బాబయ్య, కరుణాకర్‌రెడ్డి, పూనాటి లక్ష్మీనారాయణ, గంగుల బిక్షంయాదవ్, టిఅర్ఎస్వీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎండి షోయబ్, అలగడప ఫాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, తాజామాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్, సాధినేని శ్రీనివాస్‌రావు, అమరావుతి సైదులు, ఫయాజ్, తిరందాస్ విష్ణు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో నవంబర్ 3న బిసి చైతన్య సదస్సు

**-హాజరుకానున్న బిసి జాతీయ నాయకులు**

*మిర్యాలగూడ, అక్టోబర్ 20 ప్రభాతవార్త*

నవంబర్ 3న మిర్యాలగూడలో జరగనున్న బిసి చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బిసి జెఏసి సభ్యులు కోరారు. అదివారం మిర్యాలగూడ బిసిభవన్‌లో జెఏసి నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసి నాయకులు కోల సైదులుముదిరాజ్, మారం శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, చిరుమర్రికృష్ణయ్య, పొదిల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ జనాభా ధామాషా ప్రకారం అన్ని రంగాల్లో బిసి వాటా బిసిలకు దక్కాలని, బిసిలకు రాజ్యాధికారం దక్కాలని, చట్టసభల్లో బిసిలకు 50శాతంరిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బిసి సమస్యలపై పోరాటాలకు సిద్దం కావాలని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినప్పటికీ బిసిలకు సరైన న్యాయం జరగడంలేదన్నారు. బిసిలను అన్ని పార్టీలు ఓట్లేసే వారిగానే చూస్తున్నాయన్నారు. బిసిలకు రాజ్యాధికారం బిసిలంత ఏకమై పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశానికిబిసి సంఘం జాతీయ అధ్యక్షుడు అర్.కృష్ణయ్య, శాసనమండలి సభ్యులు తీర్మాన్ మల్లన్న, నేతి



విద్యాసాగర్, జాజుల శ్రీనివాస్‌గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, మేకపోతులనరేందర్‌గౌడ్ తదితరులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కారనక్రమంలో పొదిల శ్రీనవాస్, రాపోలు పరమేష్, నాగార్జునాచారి, బంటు సైదులు, తిరుమలగిరి అశోక్, వుప్పాల సత్యం, చిలకల మురళీయాదవ్, జయరాజు, బంటు కవిత, సత్యనారాయణ, పొదిల సైదులు, నాగభూషణం, మమేష్‌గౌడ్, జూలకంటి సత్యం, నేతి సత్యనారాయణ, పున్నా రాములు, ఈశ్వరాచారి, చేగొండి మురళీయాదవ్, సైదులు, రాములు, సరిత, సైదమ్మ, దుర్గమ్మ, చిమట ఎర్రయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మా కుమార్తె మరణానికి ఎవరు కారకులు కాదు

*మిర్యాలగూడ, అక్టోబర్ 20 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలలో క్రిమిసంహారక మందు సేవించి అత్మహత్యకు పాల్పడిన తమ కుమార్తె శిరీష మరణానికి ఎవరు కారకులు కాదని మృతురాలి తల్లిదండ్రులు రూపావత్ స్వాతి, సైదానాయక్‌లు తెలిపారు. ఈ మేరకు అదివారం పట్టణ రెండవ పోలీస్‌స్టేషన్‌ఇన్స్పెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామపంచాయతీలోని సాధ్‌తండాకు చెందిన రూపావత్ సైదానాయక్, స్వాతిలపెద్ద కుమార్తె అయిన రూపావత్ శిరీష(15) పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతు దసరా సెలవులకు స్వగ్రామానికి వెళ్లినఅమె సెలవుల అనంతరం గడ్డి మందు సేవించి పాఠశాలకు వెళ్లిన అమె అపస్మారకస్థితికి వెళ్లడతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ అసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం నల్లగొండ జిల్లా కేంద్ర అసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ అదివారంమృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. చదువు కోవడం ఇష్టం లేక, మానసికంగా అందోళనకు గురైన అమె మనస్థాపంతో ఈ అఘాయిత్యానికిపాల్పడిందని, అమె మరణానికి తమ కుటుంబ సభ్యులతో పాటు ఇతరులు ఎవరు కారణం కాదని వారు తెలిపారు.




## ఘనంగా సంకష్ట హర చతుర్ధి అర్చనలు

*మేళ్లచెరువు అక్టోబర్ 20 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅరకల గణపతిస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస వ్యయంభు శంభులింగేశ ఆలయంలో, సువర్ణ కాలనీలో వేం చ శ్రీవిఘ్నేశ్వరస్వామిఆలయంలో, ప్రియా నగర్‌లో శ్రీవిజయగణపతి ఆలయంలో ఆదివారం సంకష్ట హర చతుర్ధి సందర్బంగా సహస్ర నామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణభజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ పెసర యాదగిరి**

*మిర్యాలగూడ, అక్టోబర్ 20 ప్రభాతవార్త*



అందరి సహకారంతో కార్యదర్శుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కొరకు తనవంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ-2 పెసర యాదగిరి అన్నారు. తెలంగాణ నాన్‌గెజిటెడ్ పంచాయతీ కార్యదర్శుల ఫోరం నూతన కార్యవర్గంలో మండలానికి చెందిన పలువురు పంచాయతీ కార్యదర్శులకు స్థానం లభించింది. నల్లగొండ జిల్లా సంఘం కార్యాలయంలో నిర్వహించిన అఫీస్ బేరర్ల సమావేశంలో ఈ మేరకు నియామకాలు జరిగినట్లు తెలిపారు. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న పెసర యాదగిరి అర్గనైజింగ్ సెక్రటరీ-2గా, అవంతీపురం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న సోమిడి గాయత్రి సంయుక్త కార్యదర్శిగా-4(డబ్లు)గా నియమిస్తూ ఎన్నికల అధికారి, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.దశరథ అదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్ల పదవీకాలంలో నియమితులైన వీరు పంచాయతీ కార్యదర్శులు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. జిల్లా కార్యవర్గానికి ఎంపికైన వారిని పలువురు అభినందించారు.

## తాళ్లగడ్డ అంజనేయ దేవాలయంలో ఎమ్మెల్యే బిఎల్అర్ ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ, అక్టోబర్ 20 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డలోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో అదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)ప్రత్యేక పూజలు చేశారు. అలయ ప్రాంగణంలో ఉన్న రావిచెట్టుపై అంజనేయస్వామి అవతారాన్ని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఈ సందర్భంగాఅలయ కమిటి ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పాలకగా అలయాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




*ప్రభాతవార్త, సూర్యాపేట :*

కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి లయన్స్ క్లబ్ ఛైర్మన్ దోసపాటి గోపాల్ ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, సూర్యాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రాంరెడ్డి వరూధినీ దేవి జ్ఞాపకార్థం లయన్స్ కంటి ఆసుపత్రి సూర్యాపేట వారి సహకారంతో సూర్యాపేట మండలంలోని కాసరబాద గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిభిరం ద్వారా కందగట్ల గ్రామంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలు వేల రూపాయలు డబ్బులు వెచ్చించి వైద్యం చేసుకోకుండా లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత సేవలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, సూర్యాపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాసరబాద గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## ..డిపిఎం ఆంజనేయులు



*నూతనకల్,20అక్టోబర్,ప్రభాతవార్త:*

రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని డిపిఎం ఆంజనేయులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించడంతోపాటతు సన్నరకం వడ్లకు అదనంగా క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆరబెట్టిన నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అనంతరం కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులు, మాజీ ఎంపిటిసి గాడుదుల రజిత లింగరాజు డిపిఎంను సన్నవడ్లకు తేమ 14 శాతం రావాలని ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని, ఇది వానాకాలం కావడం, ఇప్పటికీ వర్షాలు కురుస్తుండటంతో 14 శాతం తేమ శాతం వచ్చే విదంగా వడ్లను ఆరబెట్టడం సాధ్యం కాదని ,సన్న వడ్లకు ,దొడ్డు వడ్లకు వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను చేయడం కూడా సరికాదని కోరగా, విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని డిపిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి ముత్తయ్య, విబికెలు లింగాల సత్తయ్య, చలగంటి పద్మ, రైతులు లింగాల వెంకన్న, కోంధ్ర సత్తిరెడ్డి, లింగారెడ్డి, ఉమేష్‌రెడ్డి, శేరి రామలింగారెడ్డి, గాడుదుల అవిలయ్య, దంతాల సామేలు, సిబ్బంది, పాల్గొన్నారు.

# రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసన



*నూతనకల్,20అక్టోబర్,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి రాగానే విస్మరించిందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానాకాలం సీజన్ పూర్తయినప్పటికీ రైతు భరోసాను రైతులకు అందించకపోవడం సిగ్గు చేటని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని ఎద్దేవా చేశారు. ఇకనైనా ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి ప్రజలకు రైతులకు మేలు కలిగేవిదంగా ప్రభుత్వం ఆలోచించాలని, లేనిట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆంధోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్, మాజీ జెడ్పీటిసి నర్సింగ్‌నాయక్, మాజీ వైస్ ఎంపిపి జక్కి పరమేష్, మాజీ సర్పంచులు చూడి లింగారెడ్డి, కొంపెల్లి రామ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గాడుదుల రజిత లింగారావు, నాయకులు మూరగుండ్ల సైదులు, ఉప్పుల వీరు యాదవ్, వీరమల్ల యాదగిరి, లింగారెడ్డి ,సంపత్, సతీష్, విజయ్, సాగర్, ప్రవీణ్, అవిలయ్య, నాగు నాయక్, కృష్ణమాచారి, దంతాల సామెల్, మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యంయల్‌సీ ఓటర్ నమోదు సర్వీసు కేంద్రం ప్రారంభం

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

2025 మార్చ్‌లో జరగనున్న ఉపాధ్యాయ యంయల్‌సీ ఎన్నిక నిమిత్తం జిల్లాలోని అర్హత గల ఉపాధ్యాయ, అధ్యాపకులు, ఓటర్లుగా నమోదు చేసుకోవడం కొరకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సర్వీస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు, ఇట్టి సదుపాయాన్ని ఉపాధ్యాయులు వినియోగించుకోవాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేష్‌లు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఈద్గా రోడ్డు నందలి స్వాతి డిజిటల్ సేవా కేంద్రం నందు టిపియుయస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ యంయల్‌సి ఓటర్ నమోదు సర్వీస్ కేంద్రాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు నమోదుకు చివరి తేది నవంబర్ 6 అని, ఈ తేదీలోగా జిల్లాలోని ఉపాధ్యాయ, అధ్యాపకులు తమ సర్వీస్ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ నంబర్, ఎపిక్ నంబర్ వివరాలతో సర్వీస్ కేంద్రానికి నేరుగా వచ్చి కానీ, తపస్ కార్యకర్తలను ప్రత్యక్షంగా కలిసి కానీ, కావలసిన ధ్రువపత్రాలను, సమాచారాన్ని 9010802625 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపడం ద్వారా కానీ ఓటర్ గా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బైరు తిరుమలేష్, బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బట్టిపల్లి సాయికుమార్, ఆత్మకూర్ (యస్) మండల ప్రధాన కార్యదర్శి జూలకంటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# రైతాంగాన్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

## -ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్

*రాజాపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని మరోసారి మోసం చేసిందని ప్రజాపార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ అన్నారు. ఆదివారం రాజాపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాటలు రైతాంగానికి కన్నీరు మిగిల్చేలా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు భరోసా పథకం కింద ఏడాదికి రూ.15వేలు ఇస్తానన్న హామీని తుంగలో తొక్కిందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వానాకాలం పంటకు రైతు భరోసా లేదనడం బాధకరం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచినా రైతాంగానికి ఇచ్చిన హామీలను నేటికి ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదన్నారు. వానాకాలం పంట కోసం రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారన్నారు. మరో పక్క రుణమాఫీ కూడా నేటికి సగం మంది రైతాంగానికి పూర్తి కాలేదన్నారు. మంత్రి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. పంట పెట్టుబడి సాయం రైతు భరోసాను రైతుల ఖాతాలో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ప్రజా పార్టీ రైతుల పక్షాన నిలబడి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదిస్తుందన్నారు. మంత్రి తుమ్మల చేసిన ప్రకటనను ఖండిస్తూ రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్త రైతాంగం అంతా రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేయాలని ప్రజాపార్టీ తరుపున పిలుపునిచ్చారు.

# నూతన కమిటీ ఎన్నిక

*నూతనకల్,20అక్టోబర్,ప్రభాతవార్త:*

శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా ట్రస్ట్ సూర్యాపేటవారి ఆధ్వర్యంలో నూతనకల్ ఉమ్మడి మండలంలోని మాలధారణ స్వాములకు 60 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించే కమిటీని ఆదివారం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పార్వతి సమేత శంభులింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ చురుకంటతి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు వ్యవస్థాపకులు దాచేపల్లి శ్రీనివాస్ తెలిపారు. అధ్యక్షునిగా కామిని సత్యనారాయణ గురుస్వామి, ఉపాధ్యక్షులుగా చూడి మధుసూదన్ రెడ్డి గురుస్వామిలను కమిటీ సభ్యులుగా తీగల శ్రీనివాస్‌రెడ్డి, పగిళ్ల వెంకట్‌రెడ్డి, సైరెడ్డి వీరారెడ్డి, బక్కి సంపత్, మేడిపల్లి లింగస్వామి, ఆకుల మల్లేష్ గురుస్వాములను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మండలంలోని అన్ని రకాల మాలధారణ స్వాములకు 60 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ,దానికి గాను ఈ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు పొల్లా నరసింహారావు, సంకినేని అనిల్‌కుమార్, ధరావత్ రమేష్, స్థానిక ఆలయ ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి అంజయ్య, ఆలయ కమిటీ సభ్యులు ,మాలధారణ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో శ్రీ శివరామకృష్ణ భజన మండలి భజన



రాజాపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :

రాజాపేటలోని 50 సంవత్సరాల చరిత్ర గల శ్రీ శివరామకృష్ణ భజన మండలి బృందం ఆదివారం వేములవాడలో భజన సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ శివరామకృష్ణ భజన మండలి వ్యవస్థాపకులు వేల్పుల పెద్ది రాజయ్య భజన మండలి 60వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వేములవాడలో నిర్వహించిన భజన కార్యక్రమంలో రాజాపేట భజన మండలి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, జగదీశ్వర్, రాజమల్లయ్య, శ్రీనివాసులు, చంద్రం, లింగమూర్తి, సంతోష్, శ్రీనివాసులు, సోమయ్య, జ్ఞానేందర్, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేల్పుల రాజయ్య మాట్లాడుతూ రాజాపేట శ్రీ శివరామకృష్ణ భక్త మండలి ఆదర్శంగా నిలుస్తుందని భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మార్గదర్శకంగా ఉన్నారన్నారు. ప్రత్యేక జ్ఞాపికతో సత్కరించి అభినందించారు.

# రైతు భరోసా ఏగవేతపై రస్తారోకో, నిరసన

## -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

రైతులకు ఎకరానికి పదిహేను వేల రూపాయల చొప్పున రైతు భరోసా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కుంటి సాకులు చెబుతూ చేతులెత్తేసి రైతు భరోసా ఎగ్గొట్టినందుకు నిరసనగా మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం పట్టణంలోని రైతు బజార్ ముందు రస్తారోకో చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు బేషరతుగా క్షమాపణలు చెప్పి ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చే వరకు రైతుల తరపున ఉద్యమాఉల చేయడానికి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు, రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొల్పుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్



ఎనబోయిన ఆంజనేయులు, సింగల్ విండో చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిలు నీల ఓంప్రకాష్ గౌడ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధుకు రామ్ రామ్ చెప్పిన రేవంత్ సర్కార్: బీఆర్ఎస్

ఆలేరు ప్రభాతవార్త:

రైతుబంధువు రామ్ రామ్ చెప్పి, దొంగ హామీలతో మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు పుట్ట మల్లేష్, గంగుల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. రైతుబంధు నిలిపివేతకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు పట్టణ కేంద్రంలో బస్టాండ్ వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతు భరోసా పేరుతో కమిటీలు వేసి కాలాపన చేస్తున్నారని ఆరోపించారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని అన్నారు. కొత్త రుణాల రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, మాజీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు,



మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మామిడాల భానుచందర్, మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, కందుల రామన్, బాలరాజు, జూకంటి ఉప్పలయ్య, నంద మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం: బీఆర్ఎస్

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



మండల పరిధిలో నేతాజీ చౌరస్తా వద్ద ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఇచ్చిన రైతుబంధు రైతు భరోసా పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, రైతు ప్రభుత్వం అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రైతులను అనేక ఇబ్బందులు పెడుతూ రైతులు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఎస్‌సిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నోముల మాధవరెడ్డి, రావుల శేఖర్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, ఐతరాజ్ బిక్షపతి, కార్నటి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం పట్టణ మహాసభను జయప్రదం చేయండి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

సిపీఎం పార్టీ పట్టణ మహాసభను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ పోచంపల్లి పట్టణ కార్యదర్శి కోడె బాల నరసింహ అన్నారు. ఆదివారం పోచంపల్లి కోదండరామిరెడ్డి సీపీఎం పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ మహాసభలలో పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఉన్న సమస్యలపై ప్రణాళిక సిద్ధం చేసుకుని భవిష్యత్ కార్యక్రమాలకు నిర్వహించబోతున్నట్లు వారు తెలిపారు. పట్టణ మహాసభ ఈనెల 22వ తేదీన పోచంపల్లి పట్టణ కార్యాలయంలోని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బుగ్గల లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, అనిల్ రెడ్డి, సత్యనారాయణ, కములమ్మ తదితరులు పాల్గొన్నారు.




# యాద్రాద్రి భువనగిరి వార్త

# కురారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

రాజాపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :



రాజాపేట మండలం కురారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటిని ఆదివారం ఎన్నుకున్నట్లు రాజాపేట మండల శాఖ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్‌కుమార్ తెలిపారు. కురారం గ్రామశాఖ అధ్యక్షులుగా ఎర్రగుంట సుదర్శన్, ఉపాధ్యక్షులుగా వల్లూరి సుమన్, ప్రధాన కార్యదర్శిగా మేడి తరుణ్, సహాయ కార్యాదర్శిగా వల్లూరి వంశీ, కార్యదర్శిగా ఎర్రగుంట రాజ్‌కుమార్, సలహాదారులుగా ఎర్రగుంట నవీన్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా పాకాల ప్రేమ్‌కుమార్, ఎర్రగుంట జశ్వంత్, మేడి ఆనంద్, సోలిపురం పవన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్, ఎర్రగుంట సంజీవులు, ఎర్రగుంట సునీల్, అర్జున్, యాదగిరి, చందు, వరుణ్, నాగరాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం

## - బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్

రాజాపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కటి నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను ఇబ్బందుకు గురి చేస్తున్నదంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపులో భాగంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి ఆదేశాలతో ఆదివారం రాజాపేటలో మహాత్మాగాంధీ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు వానాకాలంకు సంబంధిచిన పెట్టుబడి సాయం రైతుబందు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన కరెంట్, సబ్సిడి విత్తనాలు, రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట అధ్యక్షులు బెడిద వీరేశం, తాజా మాజీ జడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, తిరుపతిరెడ్డి, టీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్, గుంటి కృష్ణ, లక్ష్మణ్ నాయక్, దేవ్లా నాయక్, కరీం, పుల్లాయ్య, నరసింహులు, నరేందర్, రాజు, కార్తీక్, మల్లేష్, బాలరాజు, కనకయ్య, బాబు, రవి, భగత్‌సింగ్, రవి, అక్షయ్, సురేష్, బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ రేవంత్‌రెడ్డి విధానాల పట్ల వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# వెంకటేష్ గురు స్వామికి సన్మానం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన గురు స్వాములు మొరిగాడి వెంకన్న, భీమగాని కిషన్ గురస్వామికి మేడిపల్లిలో శ్రీ మ ఃశాస్త్ర సేవా సంఘం మొదటి కార్యవర్గ సమావేశం సందర్భంగా హైదరాబాదులో ఆదివారం ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం గురు స్వాములు. పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గీత పనివారల సమస్యలు పరిష్కరించాలి



*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 20 ప్రభాతవార్త*

గీత పనివారల సమస్యలు పరిష్కరించాలని గీత పనివారల సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు పాలకూరి బాబు అన్నారు. ఆదివారం 67వ గీత పనివారల సంఘంఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా పట్టణంలోని కాటమయ్య గుడి వద్ద సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ గీత కార్మికుల హక్కులను కాలరాసేవేలం పాట విధానం, మూడు పన్నుల రద్దు చేయడంతోపాటు టిసిఎస్, టిపిటిలను సంఘం ఉద్యమ ఫలితంగా సాధించామన్నారు. అంతేగాకుండా గీత కార్మికుల కు ఎక్స్‌గ్రేషియా, తాటి ఈత చెట్ల పెంపకానికి 5 ఎకరాల భూమి, 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ హక్కులను సంఘం సాధించడం జరిగిందన్నారు. గీత వృత్తిదారుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలతో వృత్తి రక్షణ ఏర్పాటు చేయాలనా ్నరు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వల్లపుదాసు కృష్ణ, సోమగాని రామ్మూర్తి, బత్తిని మల్లయ య్య, చెనగాని సైదులు, బత్తిని సత్యనారాయణ, చెనగాని సత్యనారాయణ, పుట్ట నర్సింహారావు, పుట్ట గోవిందు, దొంతగాని చిన శ్రీను, సోమగాని కృష్ణ పాల్గొన్నారు.

# రైతు భరోసా అందించలేని అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం



*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 20 ప్రభాతవార్త*

రైతులకు మేలు చేసే విధంగా రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరాకు సంవత్సరానికి రెండుసార్లు రూ.7,500లు అందిస్తామని మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయలేకపోయిందని పలువురు బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆ దివారం రైతులను ఆదుకునే విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ మండలవ్యాప్తంగా నాయకులు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ పిలుపు మేరకు హుజూర్‌నగర్ ఇందిరాచౌక్‌కు చేరుకొని రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో అందించాల్సిన రైతు భరోసా ఇంత వరకు అందించలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేత వైఖరితో రైతులను మోసం చేసు ్తందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రైతులకు ప్రభుత్వం అందించేంత వరకు బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతామన్నారు. రైతులకు సన్న రకాలతోపాటు దొడ్డు వడ్లకు కూడా బోనస్, మద్దతు ధర అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్, నాయకులు కెఎల్ఎన్.రెడ్డి, సయ్యద్ అబ్దుల్‌నబి,పచ్చిపాల ఉపేందర్, చీకూరి రాజారావు, అన్నెం శిరీష కొండారెడ్డి, కీతా జయమ్మ ధనమూర్తి, పల్లె నాగిరెడ్డి, గల్లా సైదులు, పారేల్లి భాస్కర్‌రెడ్డి, గువ్వల వీరన్న,ములకలపల్లి రాంబాబు, నందిరెడ్డి సైదిరెడ్డి, కామిశెట్టి వెంకటేశ్వర్లు, వీరమళ్ల సుందరయ య్య, బాలసైదులు, కస్తాల రామకృష్ణ, నక్క వెంకన్న, కర్నె నాగరాజు, మలే ్ల పల్లి వీరబాబు, మట్టారెడ్డి, కృష్ణమోహన్, మట్టయ య్య, కిరణ్, లక్ష్మణ్, రాము, మెరిగె సాయి, గొబి ్బ రాము, శ్రీనివాసచారి, తమ్మిశెట్టి జయరాం, దగడ్ గోపి తది తరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా విడుదల చేయాలని రాస్తారోకో, ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



*నేరేడుచర్ల అక్టోబర్ 20 ప్రభాతవార్త*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత ్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే రైతు భరోసా విడుదల చేయాలని నేరేడుచర్లలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి వద్ద రాస్తారోకో చేసి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంకన్నా మెరుగైన రైతు భరోసా పథకం ద్వారా నిధులు అందిస్తామని వాగ్దానం చేసి నేటికి విడుదల చేయకపోవడంతో రైతులు అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్,మండల ప్రధాన కార్యదర్శి లింగయ య్య, బిఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాములు, పల్లెపంగు నాగరాజు, ఇంజమూరి రాజేష్, రాంబాబు, జక్కన్న, శ్రీను, సుందరయ్య, బుచ్చిరెడ్డి, మార్కండేయ, లక్ష్మినారాయణ, వెంకన్న, సైదిరెడ్డి, రామకృష్ణ, నాగార్జున, శేఖర్, కాశీ, భరత్, గురవయ్య, సతీష్, నాగుల్‌మీరా, నాగయ్య, శ్రీనునాయక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# తాటి ఈత వనాలకు 5 ఎకరాలు భూమి కేటాయించాలి



*నేరేడుచర్ల అక్టోబర్ 20 ప్రభాతవార్త*

గీత కార్మికుల జీవిత భద్రత కోసం ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో తాటి ఈత వనాల కోసం 5 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలని సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. ఆయన ఆదివారం నేరేడుచర్లలో గీత పనివారలసంఘం 67వ వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.10 లక్షల ఎక్ స్‌గ్రేషియా, వికలాంగులు అయితే రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లుగీత వృత్తిలో జీవిస్తున్న నిరుపేదలైన గీత పనివారలను దేశవ్యాప్తంగా సమీకరించి సంఘాన్ని నిరి ్మంచిన నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం స్ఫూర్తితో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. వృత్తివనం,ఉపాధి గ్యారంటీ, ఆధునీకరణ, ఆర్ధిక సహకారం, వృత్తిదారుల సంక్షేమానికి ఐక్య ఉద్యమాలు నిర్మిద్దామని ఈనాడు గీత కార్మికులు పొందుతున్న అనేక సంక్షేమ చట్టాలు ధర్మభిక్షం నాయకత్వంలో సాధించుకున్నవేనని, నీరా తయారు చేసేలా ఒప్పించింది కూడా గీత పనివారల సంఘమేనని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముత్యాల భాస్కర్, బెల్లంకొండ గోవిందు, వడ్డెగాని లింగయ్య, అయిల శ్రీనివాస్, చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# ఎంజిఎఫ్ ఫౌండేషన్ ద్వారా రూ.3 వేల ఆర్ధిక సహాయం

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 20 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని 3వ వార్డులో పక్షవాతంతో బాధపడుతున్న తండ్రి, కొడుకులు కణితి నాగాచారి, లక్ష్మాచారిలకు రూ.3 వేలు ముత్తూట్ ఎం.జార్జ్ ఫౌండేషన్ ద్వారా కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి కార్యక్రమం కింద మేనేజర్ పాలెల్లి నరేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి ఆదివారం ఆర్ధిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి మాట్లాడుతూ వైకల్యం ద్వారా బాధపడుతున్న తండ్రి, కొడుకులకు ఆర్ధిక సహాయం కోసం మేనేజర్ నరేష్‌కు తెలియజేయగానే వారికి ప్రతినెల రూ.3 వేలు వచ్చే విధంగా సహాయం చేయడం జరిగిందన్నారు. మేనేజర్ నరేష్ మాట్లాడుతూ సంస్థ ద్వారా హుజూర్‌నగర్ పట్టణంలో 20 కుటుంబాల వరకు ప్రతినెల రూ.1000 నుండి రూ.3 వేల వరకు పింఛన్ సౌకర్యం జీవితకాలం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంజి శివ, నంద్యాల వెంకటరెడ్డి, రాధిక, విఎస్ఎన్.చార్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- ఉదయం 8గం.ల నుంచి 2గం.ల వరకు సరఫరా నిలిపివేత**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 20 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని మిర్యాలగూడ రోడు ్డలో టవర్ సిట్టింగ్ పనులు నిర్వహిస్తుండటం వలన సోమవారం మిర్యాలగూడ రోడ్డు, చి ంతలబజార్, సీతారాంనగర్ ఏరియాలలో ఉదయం 8గం.ల నుండి మ ధ్యాహ ్నం 2గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జర ుగుతుందని ఏఈ రాంప్రసాద్ తెలిపారు. ఈ విషయంలో స్థానికులు విద్యుత్ పనులకు శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ

*నేరేడుచర్ల అక్టోబర్ 20 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో నూతనంగా నిర్మించిన హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. నేటి నుండి అయ్యప్పస్వాములకు రెండు నెలలపాటు అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, గురుస్వాములు చిన్నపల్లి శ్రీను, ఐల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, సురేష్, సతీష్, శ్రీను, మల్లేశ్వరరావు, వీరస్వామి, కనకారెడ్డి, శ్రీకాంత్, అయ్యప్పస్వాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ నిరసన

**తిరుమలగిరి అక్టోబర్ 20 ప్రభాతవార్త**

రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షులు ఎస్.రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిందని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు రైతులందరితో నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, నరోత్తంరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బత్తుల శ్రీధర్, పాషా, కందుకూరి బాబు, వెంకట్‌రెడ్డి, బర్ల వెంకన్న, కందుకూరి ప్రవీణ్, వీరయ్య,



నరేష్, మల్లేష్, దూపటి రవి, కారుపోతుల నరేష్, జంపాల వెంకన్న, రామ్మూర్తి, వెంకట్‌రెడ్డి, నాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతు ప్రభుత్వం ఉంది

**తిరుమలగిరి అక్టోబర్ 20 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అధికారంలో ఉంది రైతు ప్రభుత్వమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని అనంతారం, మాలిపురం, అంబేద్కర్ నగర్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ఐకెపి పిఏసిఎస్ కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని చెప్పారు. ప్రభుత్వం ఈ వానకాలం సీజన్‌లో సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు ఏ గ్రేడ్ రూ.2320, బి గ్రేడ్ రూ.2300 చెల్లిస్తుందని అలాగే సన్నరకం ధాన్యానికి బోనస్‌గా ప్రభుత్వం రూ.500 చెల్లిస్తుందని చెప్పారు. జనవరి నెల నుండి ప్రభుత్వం రేషన్ షాపులలో సన్న బియ్యం అందిస్తుందని చెప్పారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షులు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్, జమ్మిలాల్, బత్తుల శ్రీను, జితేందర్, శ్రీలత, సరిత, రేణుక, సుధాకర్, దాచేపల్లి వెంకన్న, మహిళ సంఘం నాయకురాళ్లు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

**తిరుమలగిరి అక్టోబర్ 20 ప్రభాతవార్త**

జాజిరెడ్డిగూడెం మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మినరసింహ స్వామి రజక సంఘం ఆధ్వర్యంలో తాడూరి గిరిబాబు అధ్యక్షతన నిర్వహించిన చాకలియ ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ రజాకారులను తరిమికొట్టారని ఇలాంటి మహానీయురాలు విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చినందుకు నాకెంతో సంతోషంగా ఉందన్నారు. ఆమె అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని ఈ తరం వారికి ఆమె చేసిన పోరాట సేవలు గురించి తెలియజేయాలని ఆయన అన్నారు. రజక కుటుంబంలో పుట్టి రజాకారులను ఎదిరించిన మహోన్నత వ్యక్తి చాకలి ఐలమ్మ అని ఆయన కొనియాడారు. ఇలాంటి మహానీయురాలి విగ్రహాలు ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో



పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఈదురు వీరపాపయ్య, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దరూరి యోగానందచారి, మాజీ పిసిసి చైర్మెన్ బీరవెల్లి సోమిరెడ్డి, గుడిపల్లి మధుకర్‌రెడ్డి, పిడిఎస్ నాయకులు కిరణ్, మరియు కవులు, కళాకారులు. మేధావులు ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొన్న వీర పాపన్న వారి ఆటపాట ఉపన్యాసం చాలా చక్కగా వివరించిన సంఘటన అందరిని అలరించారు.

# రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని నిరసన

**తుంగతుర్తి 20 ప్రభాతవార్త**

రైతు భరోసా కోసం రైతుల పక్షాన టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపుతో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ సూచనల మేరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య మాట్లాడుతూ ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామి ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. వానకాలం పంట సీజన్‌లో రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధును ప్రభుత్వం ఎగ్గొట్టిందని అన్నారు. వానకాలం పంట సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి చెప్పడం అంటే మోసం చేయడమేనని మండిపడ్డారు. వెంటనే క్షమాపణ చెప్పి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతుబంధు ఇవ్వరని మాజీ సిఎం కెసిఆర్ ముందే చెప్పారన్నారు. ఇప్పుడు సిఎం రేవంత్‌రెడ్డి నిజం చేశారన్నారు. రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. రైతులకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని రుణమాఫీ చేసే వరకు రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేదని



బిఆర్ఎస్ శ్రేణులు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆడబిడ్డలకు లక్ష రూపాయల కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామన్న సర్కారు నేటికి దానిని ఇవ్వలేక చతికిల పడిందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఏ ఒక గ్యారెంటీ కూడా కాంగ్రెస్ అమలు చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చి 10 నెలలుగా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గాజుల యాదగిరి, మాజీ సర్పంచ్ లకావత్ యాకునాయక్, మల్లెపాక రాములు, కొండగడుపుల నాగయ్య, చింతకుంట్ల మనోజ్, వెంకటేష్, గోపగాని శ్రీను, ఉప్పలయ్య, దశరథ, గుడిపాటి వీరయ్య, బొంకూరి మల్లేష్, సాయికిరణ్, యాకునాయక్, మోహన్‌లాల్, మధు, తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఎన్నిక

**రాజాపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :**

రాజాపేట మండలంలోని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఎన్నిక ఆదివారం జరిగింది. మండల అధ్యక్షునిగా మారోజు కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా పెంట సత్యనారాయణ, కోశాధికారిగా రంగ నరేష్ గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నాగిర్తి రాజిరెడ్డి, రామిడ్ల నరేందర్, ఎడ్ల సత్తిరెడ్డి, కల్వ కుంట్ల పోచయ్య, నీల భిక్షపతి, ఆకిరెడ్డి నర్సింహులు, కాకల ఉపేందర్,మంచాల ప్రభు, సందుల భాస్కర్, జెల్ల వెంకటయ్య పాల్గొన్నారు.






# పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**తుంగతుర్తి 20 ప్రభాతవార్త**



రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. ఆదివారం తుంగతుర్తిలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని నేను కూడా ఒక రైతునేనని దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కోరారు. రైతులకు రాష్ట్రప్రభుత్వం మద్దతు ధరను కల్పిస్తుందని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2300 చెల్లించి కొనుగోలు చేస్తుందని అన్నారు. అలాగే సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు సెంటర్‌లో ఇబ్బందులు ఉంటే రైతులు నేరుగా తమ దృష్టికి తేవాలని అన్నారు. రైతులు ఐకెపి సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ డిసిసిబి డైరెక్టర్ సింగిల్ విండో చైర్మెన్ గడిపాటి సైదులు, డైరెక్టర్లు రవిందర్‌రెడ్డి, పులిగుజ్జ యాకయ్య, సిఈఓ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ మేనేజర్ ఇందిరా, ఏఈఓ జ్యోష్ణ, యాదగిరి, మహేష్, ఉమేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, టౌన్ అధ్యక్షులు ఉప్పల రాంబాబు, నాయకులు వెంకన్న, అజయ్‌కుమార్, సోమ్లా నాయక్, దాసరి శ్రీను, వీరబోయిన రాములు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి

**నాగారం 20 ప్రభాతవార్త**



రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. ఆదివారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరిలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులకు కనీస వసతులు కల్పించాలని అన్నారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని రైతుల కష్టాన్ని గుర్తించి రూ.500 బోనస్‌ను ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, సిఈఓ విజయశేఖర్‌రెడ్డి, మాజీ చైర్మెన్ అశోక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యలమకంటి సోమయ్య, నాతి వీరమల్లు, నాతి వెంకన్న, నరసింహరెడ్డి, బత్తుల కరుణాకర్, ఐఎన్‌టియుసి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు రామ్‌రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మెన్ లక్ష్మికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బంధు నిధులు విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన

పెద్దఅడిశర్లపల్లి,అక్టోబర్20,ప్రభాతవార్త:



వానాకాలం పంట సీజన్‌లో రైతులకు ఇవ్వవలసిన రైతుబంధును ప్రభుత్వం ఎగ్గొట్టిందని,తక్షణమే రైతు బంధు నిధులు విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు రమావత్ రవిందర్‌కుమార్ అదేశాల మేరకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు యెల్గూరి వల్లపురెడ్డి అద్వర్యంలో ఆదివారం నాడు మండలంలోని కోదాడ-జడ్చర్లల ప్రధాన జాతీయ రహదారిపైన అంగడిపేట ఎక్స్-రోడ్డు వద్ద బిఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు,ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అద్యక్షులు యెల్గూరి వల్లపురెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా వచ్చే సీజన్‌లో నుంచి ఇస్తామన్న వ్యవసాయశాఖ మంత్రి తమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు అందోళన కార్యక్రమాలు చేపట్టారు,ఎకరానికి 15 వేల చొప్పున రైతుభరోసా ఇస్తామని న్న హామి ఇచ్చి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిన తీరును ప్రజలు ఎండగట్టాలని సూచించారు,ప్రభుత్వం వెంటనే రైతులకు వానకాలం పంట రైతుబంధు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో బీసీసెల్ మండల అద్యక్షులు బొడ్డుపల్లి మహేందర్,మాద సుదాకర్‌గౌడ్, ఆర్.దామెదార్,మాజీ సర్పంచ్ నరేందర్,కిషన్‌నాయక్,చిలుముల అనిల్,కృష్ణరెడ్డి,శ్రీను,పేర్ల రవి,కోటి, రామకృష్ణ, గోవర్ధన్,వెంకట్‌రెడ్డి,మోహన్‌రెడ్డి,బాస్కర్,లక్ష్మణ్,బాషిపాక రవి,ఆర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో రజాకార్ల పరిపాలను తలపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 20 పభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రజాకర్ల పాలన సాగిస్తుందని విహెచ్‌పి జిల్లా సహా కార్యదర్శి గరిశె శేఖర్ ఆరోపించారు. హిందూ దేవి, దేవతలకు రక్షణ కరువైందని, ముత్యాలమ్మ తల్లి విగ్రహం ధ్వసం చేసిన దుండగులను శిక్షించాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న హిందువులపై లాఠీ చార్జీ చేయడం హేయమైన చర్య అంటూ ఆదివారం నారాయణపురంలో విహెచ్‌పి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాఠీ చార్జీ చేసిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూరపల్లి శివాజీ, విహెచ్‌పి మండల కార్యదర్శి పట్నం బాలకృష్ణ, రాచమల్ల ముత్యాలు, సుర్వి రవి, ఐతరాజు స్వామి తదితరులున్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 20ః**అనుముల మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన కందుల పున్నయ్య కుమారుడు కందుల రామోహన్‌రావు అనారోగ్యంతో మృతి చెందడంతో అదివారం పార్థివ దేహానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట వీర్రాజు, లక్ష్మణ్‌నాయక్, జలీల్, మంగ్యానాయక్, దుబ్బా శివాజీ తదితరులు ఉన్నారు.



## సభ కాలిక సమస్యలపై ఉద్యమించాలి

కోదాడ టౌన్,ప్రభాతవార్త:

సమకాలిక సమస్యలపై విద్యార్థిలు ఉద్యమించాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక బూర్ల ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన పీడీఎస్‌యూ పూర్వ ప్రస్తుత విద్యార్థుల సమ్మేంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గరికల 200 సంవత్సరాల కాలంలో అనేక సంక్షోబాదు ఎదురైనప్పటికీ బుద్ధి జీవుల ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు జరిగాయన్నారు. ప్రతి సంక్షోభంలో ఒక్కరితో ప్రారంభమైన ఆలోచన వ్యవస్థ రూపురేఖలను మార్చిందన్నారు. నాటి నిజాం పాలనలో విలేకవర్ధిని పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో 85శాతం ఉన్న తెలుగు ప్రజలకు జరిగిన అవమానాన్ని సురవరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు విద్యా వ్యాప్తికి జరిపిన కృషి నాటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఆంధ్ర మహాసభ పేరిట నిజాం వ్యతిరేక రైతాంగ పోరాటంగా బారిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నేటి యువత సామాజిక సమస్యలపై అవగాహన లేకపోవడంతో పాటు ఇతర వ్యసనాలకు బానిస అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని, తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

మఠంపల్లి అక్టోబర్ 20 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభా చార్యులు, బదరీనారా యణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కోదాడ ప్రభాతవార్త:



రైతులకు పలు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతులను మోసం చేస్తుందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కె నయుం పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అందించకపోవడాన్ని నిరసిస్తూ మండల కేంద్రాలలో ధర్నా కార్యక్రమాలకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక రంగా థియేటర్ చౌరస్తా వద్ద ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎకరానికి రూ.15వేల రైతు భరోసా అందిస్తామని చెప్పి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, రైతులకు రైతు భరోసాని బ్యాంకు ఖాతాలో వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఎండి.ఇమ్రాన్ ఖాన్, కర్ల సుందర్ బాబు, చింతల నాగేశ్వరరావు, సంగిశెట్టి గోపాల్, చింతల లింగయ్య, షేక్ అబ్బు బకర్, షేక్ ఆరీఫ్, కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్, గంధం శ్రీను, గొర్రె రాజేష్, బచ్చలకూరి నాగరాజు, కర్ల నర్సయ్య, పంది లక్ష్మయ్య, షేక్ నిస్సార్, బడేమియా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ ప్రభాతవార్త:



ప్రభుత్వం పీఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చిమిర్యాల పిఎసిఎస్ ఆధ్వర్యంలో నల్లబండగూడెం గ్రామ శివారులో, కోదాడ, పిఎసిఎస్ ఆధ్వర్యంలో తమ్మర గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, అదేవిధంగా అనంతగిరి చిలుకూరు మునగాల మండలాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300 క్వింటాలకు అందిస్తుందని తెలిపారు. అంతేకాకుండా సన్న రకం ధాన్యానికి క్వింటాల రూ.500 బోనస్ అందించనుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం సమీపంలో ఇతర మండలాలకు చెందిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి పలువురు రైతులు తీసుకువెళ్లగా సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఆర్డీవో సూర్యనారాయణ, ఎమ్మార్వో వాజీద్ అలీ, ఏడిఏ ఎల్లయ్య, ఏవో రజని, చైర్మన్‌లు కొత్త రఘుపతి, ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మణ్ ముత్తావరపు రమేష్, కొత్త గురవయ్య, కొత్త బ్రహ్మయ్య, డైరెక్టర్లు కమతం వెంకటయ్య, నర్రా వెంకటేశ్వర్లు, ముంద్రా నరసింహారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సురబమాంబ సమేత-కంఠ మహేశ్వర స్వామి వార్ల కల్యాణ మహోత్సవ వేడుకలు

చౌటుప్పల్, అక్టోబర్ 20 పభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి బోనాల మహోత్సవ వేడుకలను శనివారం రాత్రి కన్నుల పండుగగా నిర్వహించారు. గౌడ కులస్తులు ప్రత్యేకంగా తయారు చేసిన బోనంతో ఊరేగింపు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి శ్రీశ్రీశ్రీ సురబ మాంబ సమేత-కంఠ మహేశ్వర స్వామి వార్ల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం పెద్దలు వరుగంటి శ్రీనివాస్‌గౌడ్, ముస్తాదారుల సంఘం అధ్యక్షులు మునుకుంట్ల సుధాకర్‌గౌడ్, కంఠ మహేశ్వర స్వామి గుడి చైర్మన్ కలగోని శ్రీధర్‌గౌడ్, బుర్ర స్వామిగౌడ్, కలగోని అశోక్‌గౌడ్, బుర్ర ముత్యాలుగౌడ్, మునుకుంట్ల నర్సింహగౌడ్, పబ్బు శ్రీనివాస్‌గౌడ్, బుర్ర విజయ్‌గౌడ్, బుర్ర శివకుమార్, పల్లెకాడు దర్శన్‌గౌడ్, మునుకుంట్ల రాజుగౌడ్, వరుగంటి మహేష్‌గౌడ్, కొండ శివకుమార్‌గౌడ్ తదితరులున్నారు.

## యాదమ్మ చిత్రపటానికి నివాళులు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త** మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన ఒంటెపాక యాదమ్మ ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆమె దశదిన కర్మ సందర్భంగా జిల్లా గ్రంథాలయ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి తమ సంతాపాన్ని తెలిపారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఆయన వెంట మాజి సర్పంచ్ మల్గ బాలకృష్ణ , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ప్రభుత్వ విప్

ఆలేరు ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతుల సంక్షేమం కోసం తాము నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కొలనుపాక, ఆలేరు, పిఎసిఎస్, ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరంగల్‌లో రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు వరి ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం రైతులకు బోనస్ రూ.500 అందజేస్తుందని తెలిపారు. సన్నా రకం ధాన్యంపై 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. వరి ఏ గ్రేడ్ రకం క్వింటాల్‌కు 2,320 బి గ్రేడ్‌కు రూ.2,300 కాగా బోనస్ 500 కలుపుకొని వరి ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్ 2820 బి గ్రేడ్ రకానికి 2800 ధర నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం, మార్కెట్ కమిటీ చైర్మణ్ అయినాల చైతన్య రెడ్డి, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, మోతె మైసయ్య, సింగల్ విండో డైరెక్టర్ జనగాం ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, ఎంపి ఏజాజ్, కర్రే అజయ్, జహంగీర్, పర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోరాటాలకు సిద్ధం కావాలి

### కార్పొరేట్లకు భజన చేస్తున్న కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం

### సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నల్లగొండ, అక్టోబర్ 20, ప్రభాతవార్త :

కార్పొరేట్లకు భజన చేస్తూ కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారంలో సిపిఎం 8వ పట్టణ మహాసభ దొడ్డి కొమరయ్య భవనల్లో జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లైంగిక దాడి కేసులో జైల్లో ఉన్న డేరా బాబాను హర్యానా ఎన్నికలు జరుగుతున్న సమయలో ఫెరోల్‌పై బయటికిపంపి ప్రచారంలో వాడుకుంటున్నారని విమర్శించారు. ఒక కుటుంబంపై దాడి చేసి గర్భవతిగా ఉన్న మహిళలపై లైంగిక దాడి చేసిన దుండగులకు గుజరాత్ ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టడం అలాంటి వారికి బిజెపి నేతల వంత పాడడంపై అగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా చమురు దరలు 18 శాతం తగ్గితే భారతదేశంలో మాత్రం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించడం లేదని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులకు భారంగా మారుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీఇచ్చిన హామీలు అమలు చేసేలా కృషి చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వదిలిపెట్టి పరస్పరం విమర్శలు చేసుకోవడంతోనే కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేదల కడుపులు కొడుతూ పెద్దల పొట్టలు నింపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి అదికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక వ్యతిరేక చట్టాల అమలు చేస్తుందని ఇది ఇలాగే కొనసాగితే బంగ్లాదేశ్ పరిస్థితి భారతదేశంలో ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ దోపిడిని పేద ప్రజలు కొంతవరకు మాత్రమే సహిస్తారని సహనం నశించినప్పుడు ఎంతటి వారినైనా ఎదిరించేందుకు వెనుకాడరని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు. మహాసభల ప్రారంభానికి ముందు సిపిఐ ఎం జెండాను సీనియర్ నాయకులు కుంభం కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా సీనియర్ నాయకులు ఉట్కూరు నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. పట్టణ కార్యదర్శి ఎండి సలీం గత మూడు సంవత్సరాలు జరిగిన కార్యక్రమాల కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టి సభ్యుల చర్చ అనంతరం ఆమోదింప చేశారు. జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, గాదే నరసింహా అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. మహాసభల ప్రారంభం ముందు అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి, బుద్దదేవ్ భట్టాచార్య, అనంతరామ శర్మ ప్రొఫెసర్ సాయిబాబా తదితర అమరవీరులకు సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం 19 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా దండెంపల్లి సత్తయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, దండంపలిన్ల సరోజ, గాదె నరసింహ, పాక లింగయ్య, మైల యాదయ్య, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, మారగోని నగేష్, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి, ఆకిటి లింగమ్మ, గుండాల నరేష్, గంజి నాగరాజు, సలివోజు సైదాచారి, కోట్ల అశోక్ రెడ్డి, ఎగ్బాల్ సాజిద్, కందుల అశోక్, శాఖ కార్యదర్శులు కారంపూడి రాము, సీతా వెంకటయ్య, దండెంపల్లి దశరథ, పనస చంద్రయ్య, కుంభం లక్ష్మమ్మ, రుద్రాక్షి రామచంద్రు కోట సైదులు మేడిశెట్టి లింగమ్మ పాల్గొన్నారు.



# రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

### ..ఎమ్మెల్సీ కోటిరెడ్డి

త్రిపురారం,20అక్టోబర్,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించి, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, దానిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని ఎమ్మెల్సీ మంకెన చిన కోటిరెడ్డి అన్నారు. ప్రస్తుతం వానాకాలం పెట్టుబడి సాయం అందించే రైతు భరోసాను అందించడంలో ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఆదేశాలమేరకు ఆదివారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి ప్రభుత్వ వ్యతిరేక విధానినాదాలు చేశారు. ఈ సందర్భంగా ట్రైకార్ మాజి చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్‌తో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని, రైతు భరోసా ప్రతి పంటకు యధాతదంగా అందజేయాలని అన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని అన్నారు. సాగర్-మిర్యాలగూడ ప్రధాన రహదారిపై చేపట్టిన ధర్నాతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, మాజి మండల అధ్యక్షులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,, ఎంసి మాజి చైర్మన్ కామర్ల జానయ్య, ఫాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న యాదవ్, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, దస్తగిరి, కృష్ణ, రాయినబోయిన వెంకన్న, తిక్కనబోయిన నాగారజు, యాదయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.



# స్వర్ణగిరిలో ఘనంగా కన్యాదాన మహోత్సవం

### -వైభవోభేతంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం, శరత్‌ఋతువు, అశ్వ యాజ మాసం కృష్ణపక్షం తదియ ఆదివారం చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేకువ జామున సుప్రభాత సేవ నిర్వహించి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువుదీరినటువంటి ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినటువంటి గోపృష్ణ దర్శనం చేయించి, శ్రీ వెంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రాలతో



బంగారు బావి నుండి సువర్ణ బిందె తీర్ధమును తీసుకువచ్చి అఖిలాండ బ్రాహ్మాండ నాయకుడైన స్వామివారికి మేళతాళ మృదంగం, మంగళ ధ్వనుల మధ్య నిర్వహించి, స్వామివారిని స్వర్ణభరణాలతో పరిమళభరిత పుష్పములతో శోభాయమాలంగా అలంకరించి సహస్రనామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి నిత్య నూతన వధూవరులైన శ్రీ పద్మావతి వేదా దేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని పట్టు పితాంబరాలను ధరింపజేసి మాలి మయ శోధిత శర్మభరణాలతో సుగంధ భరిత కుటుంబాలతో అలాంటి శ్రీవారి వైభో మండపం నందు స్వామివారి నిత్యకళ్యాణ మహోత్సవాన్ని తిలకించి భక్తులు మంత్రముగ్ధులై అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి అన్నప్రసాద వితరణలో సుమారు 4,500 మందికిపైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అది మాద్యంతరాహితుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మాలంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామ స్మరణాలతో మేళతాళ మృదంగా మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించి, శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచరణాలతో శ్రీ స్వామివారికి మంగళహారతి సమర్పించారు. పలువురు ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

# పోచంపల్లి అర్బన్ బ్యాంకు రెండు జాతీయ అవార్డులు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను బెస్ట్ క్రెడిట్ ఇన్షిట్యూ, బెస్ట్ ఎంపీఏ మేనేజ్మెంట్ విభాగాల్లో రెండు జాతీయ అవార్డులు కైవసం చేసుకున్నట్లుగా బ్యాంకు చైర్మన్ తడక రమేష్ సీఈఓ సీత శ్రీనివాస్ తెలియజేశారు. అనంతరం బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ.. గడిచిన 15 సంవత్సరాలుగా పోచంపల్లి అర్బన్ బ్యాంక్ వరుసగా వివిధ విభాగాల్లో జాతి అవార్డులు గెలుపొందినట్లుగా ఎందుకు ముఖ్య కారణము ఖాతాదారులు బ్యాంకుపై కనబడుతున్న నమ్మకాన్ని నిలుపుటకు వివిధ టెక్నాలజీ సేవలను ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకువచ్చామని, పది బ్రాంచ్‌ల ద్వారా సుమారు లక్ష మంది ఖాతాదారులు బ్యాంకింగ్ సేవలను అందిస్తున్నట్లుగా అతి త్వరలో తుర్కయంజాల్, ఇబ్రహీంపట్నంజ్ కల్వకుర్తి, అమనగల్ పట్టణాల్లో బ్రాంచీలు ప్రారంభిస్తామని, రానున్న సంవత్సరంలో మరో నాలుగు కొత్త బ్రాంచ్‌లు నెలకొల్పుటకు ఆర్బిఐకి ప్రతిపాదన పంపినట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, సూరపల్లి రమేష్, ఎలే హరిశంకర్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి, బిట్ల భాస్కర్, మక్తాల నరసింహ, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*చిలుకూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :*



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ నియోజకవర్గ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. ఆధివారం మండలకేంద్రంలో సంఘబంధం, మండల సమాక్య ఆద్వర్యంలో ఏర్పాట్ చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో తాహశీల్దార్ ధృవకుమార్, ఎంపిడివో గిరిబాబు, సిసి గురుమూర్తి, నాయకులు యడవెల్లి పుల్లారావు, నెల్లూరి నాగేశ్వరావు, కీతా వెంకటేశ్వర్లు, వట్టికూటి నాగయ్య, కొండా ప్రభాకర్, నాగిరెడ్డి,పింద్రాతి హనుమంతరావు, ఎస్‌కె సోందు, అల్సకాని వెంకటయ్య మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## చదువుల నిలయం... ఆత్మీయ కలయిక

**1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక**



**చిట్యాల రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** ఇరవై ఐదేళ్ల కిందట ఒకే తరగతిలో కలిసిమెలసి చదువుకున్న విద్యార్థులకు నాటి జ్ఞాపకాలు గురుకొచ్చాయి. మళ్లీ కలుసుకొని బాల్యం నాటి మధుర క్షణాలను పంచుకోవాలనుకున్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996 - 97లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను నెమర్లు వేసుకున్నారు. తమకు పాఠాలు చెప్పి ఉన్నతులుగా తీర్చిదిద్దిన నాటి గురువులు మోహన్‌రెడ్డి, ఆచార్య, అంజిరెడ్డి, రవీంద్రనాద్, రాఫెల్, లవేందర్ రెడ్డిలను పూర్వ విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను బహుకరించారు. దూర ప్రాంతాలలో ఉన్నావారు, ఉన్నత స్థానాలకు ఎదిగిన వారంతా ఒకే వేదికపై కలుసుకొని ప్రస్తుత హోదాను తెలుపుతూ గురువులతో ముచ్చటించారు. పూర్వవిద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ రోజంతా సందడిగా గడిపారు. గత 27 ఏళ్ల క్రితం విడిపోయి సమ్మేళనంలో కలుసుకోవడంఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భాస్కర్, నరేందర్ రెడ్డి, రమేష్, గోపాల్, మల్లేష్, సత్యనారాయణ, సఖేందర్ రెడ్డి, సంధ్యారాణి, జయశ్రీ, స్వరాజ్యం పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

*తుంగతుర్తి 20 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన గుండగాని మల్లయ్య ఇటీవల మృతి చెందాడు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధరావు మృతుని కుటుంబన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు మాజీ ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు దుర్గయ్య, తునికి సాయిలు, శ్రీహరి, సూర్యప్రకాష్, బిజెపి నాయకులు వెంకటనారాయణ, రమేష్ అంజయ్య తదితరులు ఉన్నారు.



## కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

*చిట్యాల రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని గుంద్రాంపల్లి గ్రామంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సమావేశాన్ని ఆసంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. అనంతరం సంఘం సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. నూతన అధ్యక్షుడిగా బొడిగె అంజయ్య గౌడ్, ఉపాధ్యాక్షుడిగా మారగోని యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా బొడిగె రవీందర్, కార్యవర్గ సభ్యులుగా నమ్ముల కృష్ణ, చెరుకు రామలింగం, గోపగోని అచ్చయ్య, అంతటి శివలింగం, బత్తుల కన్నయ్య, బొడిగె చిన్న వెంకటేశంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షుడు అంజయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి, గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తమ కార్యవర్గం ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బొడిగె బక్కశెట్టి, కోయగూర నర్సింహా, నమ్ముల విజయ్ కుమార్, గోపగోని నర్సింహా,




చెరుకు యాదయ్య, మిద్దెల రామచంద్రయ్య, కోయగూర బుగ్గయ్య, బత్తుల నర్సింహా, చెరుకు స్వామి, బొడిగె బాలరాజు, బొడిగె లక్ష్మయ్య, చెరుకు ప్రవీణ్, బొడిగె సైదులు, బత్తుల వెంకటేష్, గోపగోని అంజయ్య, నమ్ముల కిరణ్, నమ్ముల అనిల్, పెద్దగోని అంజన్, బొడిగె ధనుంజయ, నమ్ముల స్వామి, అనంతుల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

పీఏసీఎస్ ఛైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి



**చిట్యాల రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెలిమినేడు పిఏసీఎస్ ఛైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి ఆరెగూడెం, చిన్నకాపర్తి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సంఘం డైరెక్టర్లతో కలిసి ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాటం వెంకటేశం, పీఏసీఎస్ డైరెక్టర్లు ఏదుల్ల అజిత్ రెడ్డి, మామిడి శ్రీరాములు, మురాల గోపయ్య, గంగాపురం భాస్కర్ గౌడ్, బోయపల్లి స్వామి గౌడ్, సీఈవో బొంతల రాజిరెడ్డి, నాయకులు, రైతులు డీకే చారి, ఎల్లేశ్, రాంరెడ్డి, తెల్సూరి సైదులు, గంట్ల నర్సిరెడ్డి, లింగస్వామి, నరసింహా, మల్లయ్య, సైదులు, లింగయ్య, అనిత, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

*మోతె,20అక్టోబర్,ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం రాస్తారోకో నిర్వహించి సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు వానాకాలం పంటకు రైతుభరోసా ఇవ్వక పోవడంపై నిరసన ,రాస్తారోకో చేపట్టడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటుతున్నా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. రైతు బంధును పూర్తిగా ఎత్తివేసే కుట్రలో భాగంగానే రైతు భరోసా పేరుతో క్యాబినెట్ సబ్ కమిటీ, కొత్త గైడెన్లు అంటూ డ్రామా చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూకల మధుసూదన్‌రెడ్డి, మద్ది మధుసూదన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు పాషా, గంగులు, వెంకట్‌రెడ్డి, రంగయ్య, మల్లయ్య, ముత్తయ్య, దేవుల ,మల్సూర్, కోటేష్, సైదులు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల పందెం రాయుళ్ల అరెస్ట్

**- 4గురు అరెస్ట్, రూ.13 వేలు స్వాధీనం**

**నేరేడుచర్ల అక్టోబర్ 20 ప్రభాతవార్త** కోళ్ల పందెం ఆడుతున్న 4 గురిని అరెస్ట్ చేసి వారి నుంచి నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ రవీందర్ నాయక్ ఆదివారం తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం మండలంలోని ఫత్తేపురం గ్రామ శివారులో కొంత మంది కోళ్ల పందేలు ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా 4గురు వ్యక్తులు పట్టుబడగా మరో వ్యక్తి పారిపోయినట్లు తెలిపారు. సాల్వది రాజేష్‌కుమార్, రెడ్డిపల్లి రాంప్రసాద్, ఒరుగంటి నరేష్, మంతన విజయ్, వెంకట నర్సింహరాజులను అరెస్ట్ చేయగా దేవులపల్లి నర్సింహాచారి పారిపోయాడని, వారి నుండి 3 పందెం కోడి పుంజులు, రూ.13 వేలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐతెలిపారు.

## ఆర్టిజన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

*నాగారం 20 ప్రభాతవార్త*



విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఆర్టిజన్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఆర్టిజన్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మెన్ మేడే మారయ్య మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఆర్టిజన్ ఉద్యోగులు 18 నుంచి 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని వారి సేవలను గుర్తించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ కన్వీనర్ సంకేపల్లి దయాకర్, తుంగతుర్తి డివిజన్ ఉపాధ్యక్షులు నీలం సైదులు, తుంగతుర్తి సెక్షన్ లీడర్ గోరోజు మల్లాచారి, నాగారం సెక్షన్ లీడర్ ఇరుగు రామస్వామి, తిరుమలగిరి సెక్షన్ లీడర్ లకావత్ బాలాజీ, మీడియా ఇన్‌చార్జి గద్దల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మోతె,20అక్టోబర్,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కూడలి, రాంపురం తండాలో మ్యాక్స్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకయ్య, సిసి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరలపై అవగాహన

<u>గుండాల ప్రభాతవార్త:</u>

మండలంలోని తుర్కశాపురం గ్రామంలో గుండాల ఎస్సై జి.సైదులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మోసగాళ్ల చేతిలో మోసపోక ముందే అవగాహన కలిగి ఉండాలని, ఇటీవల జరుగుతున్న బ్యాంకు మోసాలలో చాలామంది నష్టపోతున్నారని, 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి బ్యాంక్ ఖాతాలో ఎలాంటి అవకతవకలు జరిగిన సమాచారం ఇచ్చి సేవలు పొందాలని అన్నారు. గంజాయి అమ్మిన, తాగిన నేరమేనని, దానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజ ేయాలన్నారు. అపరిచిత వ్యక్తులు గ్రామంలో సంచరించినట్లయితే వెంటనే



100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఇటీవల అపరిచిత వ్యక్తులు బైకులపై వచ్చి మహిళల మెడలో ఉన్న బంగారాన్ని దొంగలిస్తున్నారని, వాటిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. వీరితోపాటు పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బునదిగాని కాలువకు నిధుల కేటాయింపు సీపీఎం పోరాట ఫలితమే

### -సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

<u>మోటకొండూర్ ప్రభాతవార్త:</u>

మోటకొండూర్ బునాదిగాని కాలువకు నిధుల కేటాయింపు సీపీఎం పోరాట ఫలితమేనని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలిపారు. ఆయన ఆదివారం మండల కేంద్రంలో మూడవ మహాసభ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావశ్రంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. జిల్లాలో బునాదిగానీ కాలువ 2006లో ప్రారంభమై నేటికి కాలువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, బునాదిగాని కాలువ పనులు ప్రారంభించాలని సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం, కలెక్టర్ ముందు 48 గంటల ధర్నా, అడ్డగూడూరు నుండి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించామని, తమ పోరాటాల ఫలితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 266 కోట్ల 65 లక్షలు కేటాయించిందని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటాలు




నిర్వహించాలని పార్టీ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొలగని జయరాములు, సిరిపంగి స్వామి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపెల్లి ముత్యాలు, దేశపాక రవి, కొల్లూరు ఆంజనేయులు, కాలియ గోపాల్, మండల కమిటీ సభ్యులు వడ్డేబోయిన మహేందర్, కొల్లూరి రమేష్, కారన్య గోపాల్, కొల్లూరు సుధాకర్, దుంప సుదర్శన్, చీరాల ఉపేందర్, చెరుకు అనిల్, కొల్లూరు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

<u>మఠంపల్లి అక్టోబర్ 20 ప్రభాతవార్త</u>



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి నేటికి రైతు భరోసా ఇవ్వక పోవడంపై పార్టీ ఆదేశానుసారం ఆదివారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసి పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ఇ చ్చిన హామీకి కట్టుబడి 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇరుగు పిచ్చయ్య, కోటానాయక్, మామిడి శ్రీనివాస్, వెంకటరెడ్డి, రామచంద్రయ య్, నాగన్న, కొమ్ము సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లిలో ఘనంగా వంశ వృక్ష ఆత్మీయ సమ్మేళనం

<u>మఠంపల్లి అక్టోబర్ 20 ప్రభాతవార్త</u>



మండలంలోని మట్టపల్లి ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న ఆర్య వైశ్య నిత్యాన్నదాన సత్రంలో ఆదివారం నేరేడుచర్లకు చెందిన రాచకొండ వీరయ్య లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్ధంగా వంశ వృక్ష ఆత్మీయ సమ్మేళనాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. వీరికి ముగ్గురు కొడుకులు, నలుగురు బిడ్డలు కాగా ఇప్పటి వరకు 411 మంది సంతానం ఉన్నారు. వీరందరు ఒకే వేదికపై కలుసుకొని జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. బంధుమిత్రులు, కుటుంబ స భ్యుల రాకతో ఆత్మీయ సమ్మేళనం ఒక పండుగలా సాగింది.

# విద్యార్థి దశ నుండి మార్కెట్ కమిటీ దాకా కాంగ్రెస్‌లోనే : బైసు

### -కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా

### -ఎంఎల్ఏ, ఎంపీ ఎలక్షన్‌లలో గెలుపులో కీలక పాత్ర

### -నేడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి

<u>ప్రభాతవార్త బొమ్మలరామారం:</u>

విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితుడై అహర్నిశలు పార్టీ కోసం పని చేసి నేడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా బొమ్మలరామరం మండలానికి చెందిన బైసు రాజేష్ ఫైలట్‌ను ఎన్నిక చేశారు. వివరాల్లోకి వెళ్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాత చైర్మెన్ వ్యవస్థను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త మార్కెట్ చైర్మన్ కమిటీని కొత్త ప్రభుత్వం ఎన్నుకుంది. దాంట్లో భాగంగా మండలానికి చెందిన ముగ్గురు కార్యకర్తలను ఆలేరు ఎంఎల్ఏ, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య మండల పార్టీతో చర్చించి నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా మండలంలోని ముగ్గురికి కాంగ్రెస్ కార్యకర్తలకు మండల కేంద్రానికి చెందిన బైసు రాజేష్ ఫైలట్, మర్యాల గ్రామానికి చెందిన దేశెట్టి చంద్రశేఖర్, దిరావత్ శీను నాయక్‌ను ఎంపిక చేశారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వారికి పార్టీ పదవులు దక్కడం కాంగ్రెస్ పార్టీ గుర్తించి అధిష్టానం గుర్తించి పదవులు ఇవ్వడం మంచి విషయమని వారు అంటున్నారు. మండల కేంద్రానికి చెందిన బైసు రాజేష్ ఫైలెట్ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యుఐలో క్రియాశీలకంగా పనిచేసే విద్యార్థుల సమస్యలపై పోరాటం చేశారు. కాంగ్రెస్ పార్టీకి అప్పటి ఆలేరు ఎమ్మెల్యేకు గెలుపుకు కీలక పాత్ర వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి లేకున్నా కాంగ్రెస్ పిలుపునిచ్చిన ప్రతి దానికి ధర్నాలు చేస్తూ




పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ కష్టపడ్డారు. గ్రామ శాఖగా మండల సీనియర్ నాయకులుగా పార్టీకి సేవలు అందించారు. నేడు తన కష్టాన్ని గుర్తించి పార్టీ భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇవ్వడం పట్ల ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశంకి సీనియర్ కార్యకర్తలకు తనపై నమ్మకం ఉంచుకొని ఇంతటి బాధ్యతను అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీకి ప్రజలకు ప్రభుత్వం తరపున ప్రతి పథకం అందే విధంగా భువనగిరి మార్కెట్ కమిటీ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. మండల కేంద్రానికి చెందిన బైసు రాజేష్ ఫైలెట్‌కు పదవి రావడం పట్ల పదవుల నాయకులు ముఖ్యంగా మండల కేంద్రంలోని ప్రజలు అభినందనలు తెలిపారు.

# వర్గీకరణ ఉపకులాల వారీగా కాకుండా అన్ని కులాలకు సమన్యాయంగా పంచాలి

<u>వలిగొండ ప్రభాతవార్త:</u>



మండలంలోని గోపరాజుపల్లి గ్రామ జై భీమ్ సేన ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాదులోని డిప్యూటీ డైరెక్టర్, షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ అధికారికి వినతిపత్రం అందజేశారు. జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య మాట్లాడుతూ.. వర్గీకరణ ఉప కులాల వారీగా కాకుండా అన్ని కులాలకు సమన్యాయంగా పంచాలని అన్నారు. వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయంగా సర్వే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సేన గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుందర్ రావు, గౌరవ సలహాదారులు వల్ల మల్ల స్వామి, ఉపాధ్యక్షులు కట్ట సురేష్, వల్లమల్ల రాజు, జాయింట్ సెక్రెటరీ సంగిశెట్టి రమేష్, ఎర్ర మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

<u>వలిగొండ ప్రభాతవార్త:</u>



మార్చిలో జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హత గల ఉపాధ్యాయులు తమ ఓటును వెంటనే నమోదు చేసుకోవాలసిందిగా తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కట్టా శేఖర్ ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా స్పందిస్తూ ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకు దరఖాస్తు ఫామ్, సర్వీస్ సర్టిఫికెట్ పైన ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ సంతకం చేసిన కాపీ, ఓటరు ఐడి, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఉండాలన్నారు. 2019లో ఉన్న ఓటర్ జాబితా పూర్తిగా రద్దయినందున ప్రతి ఒక్కరూ మళ్ళీ నమోదు చేసుకోవాల్సిందేనని తెలిపారు. నమోదుకు నవంబర్ ఆరవ తేదీ వరకు గడువు ఉన్నప్పటికిని వెంటనే నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత మార్చి నుండి ఉద్యోగవిరమణ పొందిన వారు కూడా తమ ఓటును నమోదు చేసుకోవాలని అన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>



తుర్కపల్లి మండలం మాదాపురం, నాగాయపల్లి, గోపాలపురం, ము లక లపల్లి, వాసాలమర్రి, మల గ్రా మాల్లో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కాం ్యక్రమంలో మండల పార్టీ అ ధ్యక్షుడు శత్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి బానోతు నరేందర్ నాయక్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీరు రాజేందర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఏడుమూల ఆంజేపయులు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 50 కిలోల బియ్యం పంపిణీ వితరణ

<u>మోటకొండూర్ ప్రభాతవార్త:</u>

మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో శ్రీ లక్ష్మీనరసింహ హమాలి యూనియన్(ఏఐటియూసీ) కార్మికుడు మామిడి వీరయ్య భార్య అంజమ్మ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ అధ్యక్షులు గుర్రాల నరసింహ, ఉపాధ్యక్షులు బడిగే నరేందర్, బచ్చ ఉపేందర్, చిట్టిగల వెంకన్న, పంతుల శేఖర్, దేవరాజు లింగయ్య, దంతూరి దుర్గయ్య, పశువుల నరసింహ, కుటుంబ సభ్యులు మామిడి రాములు, మామిడి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.